వరంగల్ వార్త

బుధవారం 5, జనవరి 2023 | 16 పేజీలు

## గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 2023సంవత్సర నూతన క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆవిష్కరింపజేశారు. అలాగే ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్‌కు బోకే, స్వీట్లు అందజేయగా వాటితో పాటు నోట్ బుక్స్‌ల ను ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు పంపిణీ చేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాల పల్లి జిల్లా అధ్యక్షులు కె.సామ్యూల్, ప్రధాన కార్యదర్శి పెద్ది ఆంజనేయులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యని ర్వాహణాధికారి మాకు రఘువరణ్, గెజిటెడ్ అధికారుల సంఘం బాధ్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## హద్దు మీరిన ఖాకీలపై

# కమీషనర్ కన్నెర్ర

**సిఐ వెంకటేశ్వర్లు సస్పెన్షన్**

**ఇద్దరు ఎస్సైలపైనా వేటు**

**సిపి నిర్ణయంతో**

**పోలీస్ శాఖలో గుబులు**

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త : గీసుకొండ పోలీస్ స్టేషన్ ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్.వెంకటేశ్వర్లు, దామెర పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఏ.హరిప్రియ, సుబేదారి ఎస్.ఐ.పి. సున్నం చందర్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.ఆర్. రంగనాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్స్ పెక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు, ఎస్.ఐ హరిప్రియ కొద్ది రోజులుగా హద్దులు మీరి వ్యవహరించడంతో మహిళ ఎస్.ఐ భర్త ఫిర్యాదు చేయడంతో విచారణ అనంతరం ఇద్దరిని సస్పెండ్ చేశారు.మరో సంఘటనలో సుబేదారిలో నివాసం ఉంటున్న ఓ యువతి గత కొద్ది రోజులుగా లైంగిక వేధింపులకు గురికావడంతో రక్షణ కోసం సుబేదారి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.పి. పుర్ణచందర్ ఆశ్రయించగా సదరు ఎస్.ఐ. నింధితుడితో రాజీపడాల్సిందిగా బాధితురాలికి ఎస్.సూచించినట్లుగా పిర్యాదు పై ఎస్.ఐ సుబేదారిని సస్పెండ్ చేశారు.

2 లో..



# పిచ్చుకపై బ్రహ్మాస్త్రం

**పశువుల కాపరికి జిల్లా కలెక్టర్ జరిమానా**

**సామాన్యుడిపై జిల్లా పరిపాలనాధికారి ప్రతాపం**

**గేదెలు వాహనానికి అడ్డు వచ్చాయని**

**7500జరిమానా**

**సెల్ ఫోన్ తీసుకుని కలెక్టర్**

**బెదిరించారన్న బాధితుడు**

**గేదెలు అడ్డు వస్తే నిరుపేదకు జరిమానా**

**కలెక్టర్ తీరుపై జిల్లా ప్రజల విమర్శలు**



మంగపేట , ప్రభాతవార్త

మంగపేట మండలంలో వింత సంఘటన చోటు చేసుకుంది. రోడ్డుకు గేదెలు అడ్డు వచ్చాయని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య పశువుల కాపరిపై తన ప్రతాపాన్ని చూపారు. భోరునర్సాపురం నుండి ములుగు జిల్లా కేంద్రం వైపుకు జిల్లా కలెక్టర్ వెళ్ళుతున్న క్రమంలో అదే రోడ్డు మీదుగా గేదెలను ఇంటికి తోలుకు వెళ్ళుతున్న క్రమంలో కలెక్టర్ వాహనానికి గేదెలె అడ్డు వచ్చాయని వెంటనే పశువుల కాపరికి రూపాయలు 7500జరిమానా విధించాలని పంచాయితీ అధికారులకు ఆదేశం, కట్టక పోతే కేసు పెట్టాలని కలెక్టర్ హుకుం జారీ చేశారు.

2లో..

# యువతి గొంతు కోసిన యువకుడు

**వరంగల్‌లో ప్రేమోన్మాది ఘాతుకం**

వరంగల్ క్రైం ప్రభాతవార్త జనవరి 4

హన్మకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో ప్రేమోన్మాది ఘాతుకం కలకలం రేపింది. తనను కొంతకాలంగా దూరం పెడుతున్నదన్న కారణంగా కక్షపెంచుకుని యువతిపై కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరచడంతో ఆసుపత్రికి తరలించారు.

2లో..

## తెలంగాణ రాష్ట్రం వచ్చాక..

# కరెంటు గోస తీరింది



**బట్టలు ఆరేసుకునే**

**పరిస్థితి మారింది**

**కరెంటు ఉద్యోగుల సమస్యలన్ని**

**సీఎం దృష్టిలో ఉన్నాయి**

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్రం రాక ముందుకు అనేక కరెంటు గోసలు ఉండేవని తీగల మీద బట్టలు ఆరేసుకొనే పరిస్థితి సీఎం కేసిఆర్ వచ్చాక మారిందని దేశంలో 24గంటల ఉచిత కరెంటు తెలంగాణలో తప్ప ఎక్కడ లేదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటీ సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.

2లో..

## పదవి ఇచ్చినా.. ఎమ్మెల్యేకు పిలుపు లేకపాయె?

**మహబూబాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:** ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ మార్కెట్ పాలకమండలిని నియమించింది. దానిలో భాగంగానే జిల్లాలోని కేసముద్రం మార్కెట్ చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్‌ను, పాలకమండలి సభ్యులను నియామకాలు చేపట్టింది. ఈ క్రమంలో మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావుకు పదవి రావడం కోసం మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ముఖ్యమంత్రితో పాటు సంబంధిత శాఖా మంత్రికి పలుమార్లు విజ్ఞప్తులు చేశారు. చైర్మన్ పదవి ఇప్పిస్తే ఈ నెల 3న మార్కెట్ కమిటీ పాలకమండలి పదవీకాలం ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు, స్థానిక ప్రజాపతినిధులకు ఎలాంటి సమాచారమివ్వకుండా పదవి ఇచ్చే సమయంలో కనీసం అటువైపు ఆసక్తి చూపని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావును పాలకమండలి పదవీ విరమణ ముగింపు సమావేశానికి పిలవడం పట్ల పాలకమండలి సభ్యులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# తెలంగాణ రాష్ట్రం వచ్చాక కరెంట్ గోస తీరలేదు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్రం రాక ముందుకు అనేక కరెంటు గోసలు ఉండేవని తీగల మీద బట్టలు ఆరేసుకొనే పరిస్థితి సీఎం కేసీఆర్ వచ్చాక మారిందని దేశంలో 24గంటల ఉచిత కరెంటు తెలంగాణలో తప్ప ఎక్కడ లేదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటీ సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుదవారం హన్మకొండ విష్ణుప్రియ గార్డెన్స్‌లో తెలంగాణ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ పవర్‌మెన్ డైరి-2023 ఆవిష్కరణలో విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చీఫ్‌విప్ వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ నూతన సవంత్సరం, సంక్రాంతి శుభాకాంలు తెలుపుతూ నలభై ఎండ్లు రాజకీయంలో ఉన్నాను ఏడు సార్లు గెలిచాను గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడు మోటర్లు స్టాటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. ఎన్నో గోసలు ఉండేవి. కాని తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో మొత్తం మారింది. కరెంటు తీగల మీద బట్టలు ఈ రోజు ఆంధ్రలో ఆరేసుకుంటున్నారు. తెలంగాణలో కాదు. మన దగ్గరున్నంత కరెంటు, పవర్ దేశంలో ఎక్కడ లేదు. మన దగ్గర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు భాగా కష్టపడుతున్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రణాళిక అమలు చేస్తున్నారు. 24గంటల కరెంటు ఇస్తున్నారు. ఈ రోజు గ్రామాల్లో కూడా 24గంటల కరెంటు ఉంటుంది. కొంత మంది కావాలనే విమర్శిస్తున్నారు. అలాంటి వారికి మీరు జవాబు చెప్పాలి. సీఎం కేసీఆర్ మనుసున్న మహరాజు, ఇంకా ఏ సమస్య ఉన్నా సీఎంకి తీసుకోవడం మన ముఖ్యమంత్రిని కాపాడుకోవాలి. సీఎం కేసీఆర్ నా బొందిలో ప్రాణం ఉన్నంత వరకు ప్రైవేటు చేయనన్నారు. రైతులు డిల్లీలో ధర్నాలు చేయడం వల్ల కేంద్రం రైతు వ్యతిరేక విధనాలు వెనక్కితీసుకుంది. ఆ రోజు హైదరాబాద్, వరంగల్‌లో కరెంటు లేక ఇండస్ట్రీలు మూత పడ్డాయి కాని నేడు కరెంటు పుష్కలంగా ఉంటంతో మన దగ్గర అనేక కంపెనీలు వస్తున్నాయి. ఉద్యోగాలు వస్తున్నాయి. కాబట్టి మన కేసీఆర్‌ను కాపాడుకోవాలి. మీ సమస్యలన్ని సీఎం దృష్టిలో ఉన్నాయి. వాటిని మేము కూడా సార్ దృష్టికి తీసుకెలుతామన్నారు. ఈ సమావేశంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, యూనియన్ అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, ఎస్‌పిడిసిఎల్ సీఎండి రఘుమారెడ్డి, ఎన్‌పిడిసిఎల్ సీఎండి గోపాల్‌రావు, విద్యుత్ శాఖ డైరెక్టర్లు అధికారులు, ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్, రాజనాల



పోచమ్మమైదాన్, జనవరి 4, ప్రభాతవార్త నూతన సంవత్సరం సందర్భంగా హన్మకొండలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో పంచాయితీ రాజ్, త్రాగునీటి సరఫరా గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూక్యా మోతీలాల్ నాయక్, మాజీ కార్పోరేటర్ యాకూబ్ పాషా, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఇచ్చినా.. ఎమ్మెల్యేకు పిలుపు లేకపాయె?

ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ రెండు సంవత్సరాల పదవీ కాలం సమయంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడడమే కాకుండా తన వ్యక్తిగత అవసరాలకు కూడా మార్కెట్ ఆదాయాన్ని ఉపయోగించుకున్నారనే విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా బిఆర్ఎస్ పార్టీని మండలంలో రెండు గ్రూపులుగా తయారు చేయడం కోసమే పాలకమండలి పదవీ విరమణ సందర్భంగా కొంతమంది ప్రజా ప్రతినిధులను పిలవకపోవడమే అందుకు కారణమా అనే అనుమానాలు కలుగుతున్నాయి. రెండు సంవత్సరాలు మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావుతో కలిసి మార్కెట్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన తోటి సభ్యులను ఈ పదవీ విరమణ సమావేశానికి పిలవకపోవడం పట్ల అవమానం జరిగిందని సభ్యులే బాహ్యాటంగా అంటున్నారు. కేసముద్రం మండలంలో బిఆర్ఎస్ పార్టీ కొంత బలంగా ఉన్నప్పటికీ మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణ రావు వ్యవహరిస్తున్న తీరును చూస్తే పార్టీ కార్యకర్తలలో అయోమయం నెలకొనడమే కాకుండా మరో పార్టీకి అవకాశాలు కల్పించే పరిస్థితులు దాపరిస్తాయని అంటున్నారు. ఇప్పటికైనా పార్టీ అధినాయకత్వం ఇలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.

## పశువుల కాపరికి జిల్లా కలెక్టర్ జరిమానా

అని కోపంగా అరవడంతో బయపడిన బోయిన యాకయ్య(పశువుల కాపరి) ఆయన వద్దకు రావడంతో నీకు ఫోన్ ఉందా అని అడగ్గా లేదని చెప్పడంతో బయటకు తీయి లేకుంటే బొక్కలు ఇరుగుతాయని బెదిరించడంతో ఆయన సెల్ ఫోన్ తీసుకుని స్థానిక పంచాయితీ అధికారులను పిలిపించి ఇతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించడంతో వెంటనే స్పందించిన పంచాయితీ అధికారులు పశువుల కాపరి యాకయ్యకు నోటీసు అందించారు. రూపాయలు 7500 జరిమానా విధించారు. తనకు ఉన్న చిన్నపాటి ఇంటికి నీటి సరఫరాను బంద్ చేశారు. సారూ నన్ను క్షమించండి ఆసారు కలెక్టరు అని తెలియదు ఆయన వస్తున్నారని తెలిస్తే నేను గేదెలను రోడ్డు ప్రక్క నుండి రానీయక పోదును ఆయన వెళ్ళే వరకు అడవిలోనే ఉండే వాడినని బాదితుడు అధికారులను వేడుకున్నాడు. తనది రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి అని మాది నిరుపేద కుటుంబమని తెలిపినా అధికారులు ఆయన మాటను లెక్క చేయలేదు. తనకు నెలకు కనీసం 3నుండి 4వేల వరకు వస్తాయని 7500రూపాయలు కట్టాలంటే 2నెలలు కడుపు కట్టుకుని మా కుటుంబం అంతా పస్తులుండాలని ఆయన వేడుకున్నా ఉపయోగం లేక పోయింది. జిల్లా కలెక్టర్ చర్యకు జిల్లా వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి పిచుకపైన బ్రహ్మాస్త్రం అంటే ఇదేనని జిల్లా పరిపాలన అధికారి ఈవిధంగా ప్రవర్తించడంతో అక్క ఉన్న వారు నివ్వెర పోయారు. పశువుల కాపరికి గుండెల్లో పిడుగు పడ్డట్టైంది. మంగపేట మండలంలోని అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వెత్తుతున్నాయి. జిల్లా పరిపాలనాధికారే ఈవిధంగా వ్యవహరిస్తే క్రింది స్థాయి అధికారులు ఏవిధంగా వ్యవహరిస్తారని ప్రశ్నిస్తున్నారు. అయినా పశువు కాపరిపై ప్రేమ, అభిమానం చూపాల్సిన అధికారులు ఈవిధంగా వారిపై ప్రతాపం చూపడం సరైంది కాదని ఏజిల్లా కలెక్టర్ ఈవిధంగా చేయలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. నిత్యం వందలాది లారీలు కలెక్టర్ మంత్రుల వాహనాలకు అడ్డువస్తే ఆగి మరీ వెళ్తుతున్నారని చాలా సార్లు ఇసుక లారీలతో ట్రాఫిక్‌లో ఆగిపోయిన సందర్బాలూ ఉన్నాయని వారికి ఎన్ని జరిమానాలు విధించారో కలెక్టర్ చెప్పాలని, ఇసుక మాఫియా, బడా బాబుల జోలికి వెళ్ళడానికి ఎందుకు సహాస ం చేయడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే వారు పైస్థాయిలో ఉంటారని, బడాబాబులు కనుక వారిని ఏమీ చేయలేరని ఆవిషయం అందరికీ ముఖ్యంగా కలెక్టర్‌కి తెలుసునని స్థానికు మండి పడుతున్నారు. ఇప్పటికైనా పశువుల కాపరి యాకయ్యకు విధించిన జరిమానాను వెనక్కు తీసుకోవాలని, ఆయన ఇంటికి వెంటనే నిలిపి వేసిన నీటి సరఫరాను పునరుద్దరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గొంతు కోసిన యువకుడు

స్థానికుల కథనం ప్రకారం కొద్ది రోజులుగా శ్రీనివాస్ అనే వ్యక్తి అఫ్జల్ బేగం అనే యువతిని ప్రేమ పేరుతో వేదిస్తున్నాడు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు స్థానిక పోలీసులు సదరు అబ్బాయిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అప్పటికి పద్దతి మారని అబ్బాయి మరింత కసి పెంచుకుని బుదవారం అమ్మాయిని కత్తితో గొంతుపై దాడి చేయడంతో స్థానికులు పట్టుకుని ధేహశుద్ధి చేసి ఫోలీసులకు అప్పజెప్పారు. అమ్మాయిని వెంటనే ఆసుపత్రికి తరలించగా పోలీసులు వెంటనే నిందుతున్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హద్దు మీరిన ఖాకీలపై కన్నెర్ర

**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త జనవరి4:** నలుగురికి న్యాయం చేయాల్సిన పోలీసులే వంక బుద్దితో వ్యవహరించడంతో పోలీసులపై విశ్వాసాన్ని ప్రజలు కోల్పోవాల్సి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ అధికారులకు స్నేహ పూర్వకంగా మారుతుంది. కమీషనరేట్ పరిధిలోని కొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ చిన్న సమస్యకైనా నెలల కొద్ది తిరగాల్సిన పరిస్థితి కనపడుతుంది. సెటిల్మెంట్లల్లో నిందితులకు చేయూత నిచ్చేవారు కొందరు, వ్యక్తి గత సంబంధాలతో మరి కొందరు పోలీసు శాఖకు కలంకాన్ని తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారు. కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కొందరు పోలీసు అధికారుల తీరుతో భాధితులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో భూవివాదంలో పైసలు తీసుకొని బాధితులకు ఆరు మాసాల కావస్తున్న న్యాయం జరగక పోవడం పై స్థానికంగా చర్చ నీయాంశం అయింది. నగరం లోని మరో పోలీస్ అధికారి ఓ భూ కబ్జాదారుడికి చేయూతనిస్తూ అసలు బాధితునికి అన్యాయం చేయగా కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది.

**ముగ్గురు సస్పెండ్:**

తాజాగా గీసుకొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్.వెంకటేశ్వర్లు, దామెర పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఏ.హరిప్రియ, సుబేదారి ఎస్.ఐ.పి. సున్నం చందర్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.ఆర్. రంగనాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్స్పెక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు, ఎస్.ఐ హరిప్రియ కొద్ది రోజులుగా హద్దులు మీరి వ్యవహరించడంతో మహిళ ఎస్.ఐ భర్త ఫిర్యాదు చేయడంతో విచారణ అనంతరం ఇద్దరిని సస్పెండ్ చేశారు. మరో సంఘటనలో సుబేదారిలో నివా సం ఉంటున్న ఓ యువతి గత కొద్ది రోజులుగా లైంగిక వేధింపులకు గురికా వడంతో రక్షణ కోసం సుబేదారి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.పి. పుర్ణచందర్ ఆశ్ర యించగా సదరు ఎస్.ఐ. నింధితుడితో రాజీపడాల్సిందిగా బాధితురాలికి ఎస్.సూచించినట్లుగా పిర్యాదు పై ఎస్.ఐ సుబేదారిని సస్పెండ్ చేశారు.

**కొనసాగుతున్న విచారణ:**

ఇటీవలే వరంగల్ పోలీసు కమీషనర్ గా విధులు చేపట్టిన ఏవి. రంగానాథ్ మహిళల భద్రతతో పాటు భూ సమస్యలపై బాగా ఫోకస్ చేశారు. గీసుకొండ సీఐఆర్. వెంకటేశ్వర్లు ను వివాహేతర సంబంధం ఉండన్న ఒక్క కారణమే కాకుండా ఆయన పై వేటు వేసేందుకు చాలా కారణాలు ఉన్నట్లుగానే పోలీసు వర్గాలు అంటున్నాయి. సామాన్యులకు సైతం న్యాయం జరగాలని ఇటీవలే సిపి తీసుకున్న నిర్ణయానికి ఆరంభం అయినట్లుగా వీరి సస్పెండ్‌ను చూస్తే అర్థం అవుతుందని పోలీసు శాఖలోనూ నగర వాసుల్లోనూ చర్చ జరుగుతుంది.





**గీసుగొండ/సంగెం, జనవరి 4, ప్రభాతవార్త**

వరంగల్‌పోలీస్ కమీషనరేట్‌కు ఇటీవల బదిలీపై వచ్చిన పోలీస్ కమీషనర్ బాధ్యతలు చేపట్టి పట్టుమని పదిరోజులు కాలేదు. అపుడే కమీషనర్ ఏవీ రంగనాథ్ చేతిలో ఏకదాటిగా ఒక సీఐ ఇద్దరు ఎస్సైలు సస్పెన్షన్‌కు గురికావడంతో కమీషనరేట్ పరిధిలోని మిగతా పోలీస్ బాసుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. వరంగల్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా ఎస్సై భర్త ఫిర్యాదుతో హద్దులు మీరి ప్రవర్తించిన సీఐ సస్పెండ్‌కు గురయ్యాడు. ఇతనితో పాటు మరో ఇద్దరు ఎస్సైలను కూడా సస్పెండ్ చేసిన తీరు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కమీషనరేట్ పరిధిలోని గీసుగొండ మండల పీఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రాయల వెంకటేశ్వర్లు, దామెర మండల పోలీస్ స్టేషన్ ఎస్సై ఎ.హరిప్రియ ప్రవర్తన భాగాలేదని తన భర్త కమీషనర్‌కు ఫిర్యాదు చేయడంతో విచారణ అనంతరం కమీషనర్ రంగనాథ్, సీఐ వెంకటేశ్వర్లను మహిళ ఎస్సై హరిప్రియను సస్పెండ్ చేస్తూ మంగళవారం రాత్రి 11 గంటలకు వీరిద్దరికి ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు హన్మకొండలోని సుబేదారి పరిధిలో నివాసం ఉంటున్న ఓ యువతి గత కొద్దిరోజులుగా లైంగిక వేధింపులకు గురవుతున్న క్రమంలో రక్షణ కోసం ఆ మహిళ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై పి. పున్నంచందర్, ఫిర్యాదు చేయగా ఎస్సై మాత్రం నిందితుడిపై కేసు నమోదు చేయకుండా నిందితుడితోనే రాజీకుదుర్చుకోవాలని సదరు మహిళ, బాధితురాలికి ఎస్సై చెప్పడంతో ఇక న్యాయం జరిగిందని భావించిన మహిళ బాధితురాలు కమీషనర్‌కు ఫిర్యాదు చేయడంతో సుబేదారి ఎస్సై పున్నం చందర్ కూడా సస్పెండ్‌కు గురయ్యాడు. దీంతో పోలీస్‌కమీషనరేట్ పరిధిలోని పోలీస్ బాస్ గుండెల్లో రైల్లు పరుగెడుతున్నాయి. సీఐ సస్పెండ్ చేయడంతో గీసుగొండ మండల ప్రజలు సంబరాలు జరుపుకున్నారు టపాసులు బాణసంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. సీఐ సస్పెండ్ పట్ల గీసుగొండ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్ రంగనాథ్‌కు అభినందనలు తెలిపారు.

# తండ్రిని చంపిన తనయుడి అరెస్టు

పాలకుర్తి, జనవరి4 (ప్రభాతవార్త) :

మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన చిడిమిండ్ల నర్సిరెడ్డిని హత్యచేసిన అతని కుమారుడు రాజును అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండలకేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మృతుడు నర్సిరెడ్డికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని సుమారు ఎనిమిది నెలల క్రితం మృతుడి భార్య అనారోగ్యంతో చనిపోగా ఇతనికి ఉన్నటువంటి ఏడు ఎకరాల వ్యవసాయ భూమిని నుంచి ఇద్దరి కుమారులకు చేరి సమానంగా ఒక్కొక్కరికి మూడుఎకరాల చొప్పున పంచి ఇచ్చినాడని మిగతా 1.20ఎకరం తన పోషణకు ఇచ్చారని తెలిపారు. ఈ భూమి పంపకాలలో మృతుడి పెద్దకొడుకైన చిడిమిండ్ల రాజు తనకు భూమిపంపకం విషయంలో అన్యాయం జరిగిందని, అతడి చిన్న కుమారుడైన చిడిమిండ్ల రమేష్‌కి మృతుడు అనుకూలంగా భూపంపకాలు జరిపారని పలుమార్లు మృతుడితో తన తమ్ముడితో గొడవలుపెట్టుకుని గ్రామంలో పంచాయతీలు పెట్టుకోవడం జరిగిందని, ఇదే క్రమంలో డిసెంబరు 28 వ్యవసాయ భూమి వద్ద నీటి



వాటా విషయంలో మృతుడితో అతని చిన్నకుమారుడు రమేష్‌తో పెద్దకుమారుడు రాజు ఘర్షణపడినట్లు, రాజు తన తండ్రి ఉన్నన్ని రోజులు తనకు న్యాయం జరగదని తండ్రిని ఎలాగైనా చంపితేనే ఈసమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆలోచించుకుని మరుసటి రోజు మధ్యాహ్నం సమయంలో మృతుడు ఒంటరిగా వ్యవసాయ భూమి వదనద పనులు చేస్తుండగా రాజు అక్కడికి వెళ్లి ఒంటరిగా ఉన్న మృతుడిని గమనించి అతనివద్దకు వెళ్లి తగాదా పెట్టుకుని అదే అదనుగా భావించి అతనిని పొలంగట్టు పైనుంచి వరినారుమడిలోకి తోసేసి కిందపడేసి గొంతునులిమి చంపినట్లు తెలిపారు. మృతిచెందాక రాజు ఎవరికంట పడకుండా అక్కడినుంచి పారిపోయి తాను కిరాయికి ఉన్నటువంటి ఇంటికి వెళ్లి తన దుస్తులకు అంటిన బురద, రక్తపు మరకలు కనపడితే ఎవరికైనా అనుమానం వస్తుందని వాటిని బయటవిడిచి తనభార్యకు తెలియకుండా తన ఇంటివద్ద దాచిపెట్టాడన్నారు. అతనిభార్యకు అనుమానం రాకుండా తాను వేరే పనిమీద బయటకు వెళ్లుతున్నట్లు చెప్పి ఆ రోజు నుంచి ఈ రోజు వరకు బయట తిరుగుతూ కాలాన్ని గడవడం జరిగిందని, సంఘటన జరిగిన మరుసటి రోజు తన తండ్రి చనిపోయిన విషయం మీద కేసునమోదు అయ్యిందని తెలుసుకుని ఈరోజు వరకు తనకు తెలిసిన వారి ఇండ్లలో ఉంటూ తన భార్య పిల్లలకు విషయం చెప్పి ఏవిధంగానైనా సహాయం పొందాలి అనే ఉద్దేశంతో పాలకుర్తికి రాగా అతనిని నమ్మదగిన సమాచారం మేరకు పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్, తన సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు తెలిపారు. నేరస్తుడిని విచారించగా రాజు జరిగిన విషయాన్ని వివరించి తానేనేరం చేసినట్లు ఒప్పుకోగా అతడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి అరెస్టుచేసి రిమాండ్ చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. నిందితుడి నుంచి ఏపీ 36 జె 7431నంబరుగల మోటారుసైకిల్, ఒక సెల్‌ఫోన్, నేరస్తుడి దుస్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో సీఐ విశ్వేశ్వర్, ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# హత్యాయత్నం చేసిన నిందితుల అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

దేవరుప్పుల, జనవరి4 (ప్రభాతవార్త) :

దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికిచెందిన బోనగిరి యాకస్వామిపై జనవరి 1న జరిగిన హత్యాప్రయత్నం కేసులో నిందితులైన అదే గ్రామానికి చెందిన బోనగిర మురళి, బోనగిరి శివప్రసాద్, బోనగిరి సోమరాజులను పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్లితే బోనగిరి యాకస్వామిపై కత్తులతో దాడిచేసి హత్యాప్రయత్నానికి ప్రయత్నించిన నిందితులను దేవరుప్పుల ఎస్ఐ ఎం.రమేష్‌నాయక్ అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని అంతేకాకుండా పీడీయాక్టు కింద కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# ప్రమాదం జరిగిన వ్యక్తికి ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి4 (ప్రభాతవార్త) :



నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాల మేరకు చిల్పూర్ మండలం వంగాలపల్లి గ్రామానికిచెందిన మట్టాడ రవి కి యాక్సిడెంట్ జరిగి కాలు విరగడంతో బుధవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి కొంత ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, మండల కోఆర్డినేటర్ పోలపల్లి రంజిత్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బత్తుల రాజన్‌బాబు, చిట్యాల దయాకర్, గ్రామసర్పంచ్ కుమార్, అరరి రవిచంద్ర పాల్గొన్నారు.

# ప్రభుత్వవిప్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ

అశ్వాపురం,జనవరి 04,(ప్రభాతవార్త).

ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావును బుధవారం మండలకేంద్రంలోని రైతువేదిక వద్ద అశ్వాపురం మాజీ ఎంపీపీ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లు మల్లారెడ్డి మర్యాద పూర్వకంగా కలసి,పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్,వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు,గొర్రెముచ్చు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలి

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త) :

హిందూ దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్, రేచర్ల రాజేష్ అనే వ్యక్తులపై పిడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ఉద్యోగుల సంక్షేమ సంఘం తరుపున నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ నియమావళి ప్రకరణలు అనే ఉద్దేశ్యంతో ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, నిజానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఇతర మతాన్ని, సాంప్రదాయాన్ని పూజించండి .. ఇతర మతాలను గౌరవించండి అనే లిఖించారు కానీ .. దూషించమని చెప్పలేదని అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్, రేచర్ల రాజేష్ అనే వ్యక్తులపై పబ్లిక్ డిస్టబెన్స్ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు, సంబంధిత అధికారులను కోరారు.

# రామయ్య సేవలో రైల్వే సౌత్ సెంట్రల్ ఏజీఎం ఉదయ్‌కుమార్‌రెడ్డి

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) :

భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారిని బుధవారం రైల్వే సౌత్ సెంట్రల్ ఏజీఎం, ఐఆర్‌టీఎస్ ఉదయకుమార్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఉదయ్‌కుమార్‌రెడ్డి అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మవారి సన్నిధిలో ఆలయ అధికారులు శాలువాతో సన్మానించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో రక్త దానం

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానానికి మించిన గొప్పదానం మరొకటి లేదని ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ్ మహంతి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మొత్తం 150 మంది రక్త దానం చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు టీయస్ భాస్కర్‌రావు, రోటరీ క్లబ్ కార్యదర్శి టి.విజయ్‌కుమార్, టి.నిఖిల్, అమృతాసింధు, మార్గనా శ్రీను, చెంగాల్‌రావు, బాషా, మురళి, శ్రీనివాస్, నంతియ, వెల్లెస్, గాయత్రి, వినయ్, సుధాకర్‌రెడ్డి, వి.వి.యన్.ప్రసాద్, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# అనాలోచిత నిర్ణయం.. ఇద్దరి ప్రేమికుల మృతి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రేమ వ్యవహారంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయంపట్ల ప్రేమించుకున్న ఇద్దరూ ఒకరి తరువాత ఒకరు కొద్దిరోజుల వ్యవధుల్లో ప్రాణాలు కోల్పోయిన సంఘటన జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ మండలం వెంకిర్యాలకు చెందిన ఇరుగు అరవింద్(22), వడ్లకొండ గ్రామానికిచెందిన కావేరి ఇద్దరు ప్రేమించుకున్నారు. వివాహం విషయమై తలెత్తిన వివాదంలో కావేరి గతనెల 25న ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈఘటనపై యువతి బంధువులు వెంకిర్యాలలోని అరవింద్ ఇంటివద్ద ఆందోళన చేసి జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తీవ్రమనస్థాపానికి గురైన అరవింద్ ప్రియురాలు మృతిచెందిన మరుసటి రోజున అరవింద్ జనగామ మండలం యశ్వంతాపూర్ సీజేఐటీ కళాశాల వద్ద పురుగులమందు తాగి అపస్మారక స్థితికి చేరడంతో చికిత్స నిమిత్తం జనగామ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. అనాలోచిత నిర్ణయంపట్ల ఇరువురు ప్రేమికులు రోజుల వ్యవధిలోనే ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందడంతో ఆయా గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రోడ్డు కిందికి దూసుకుపోయిన ట్రాలీ ఆటో

## 8 మందికి గాయాలు

గూడూరు, జనవరి 4, (ప్రభాతవార్త)



మండలంలోని మ ద్రిమిట్ట వద్ద జాతీయ రహదారిపై చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో కొందరు తీవ్రంగా మరికొందరు స్వల్పంగా గాయపడిన సంఘటన బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మహారాష్ట్ర నుండి ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారిగూడెంకు వ్యవసాయ కూలీలలో వెళుతున్న ట్రాలీ ఆటో మద్రిమిట్ట వద్ద టైర్ పంక్చర్ కావడంతో అదుపు తప్పి రోడ్డు పక్క బొందల్లోకి దూసుకు వెళ్లింది. దీంతో భయభ్రాంతులకు గురైన కూలీలు ఒక్కసారిగా హహా కారాలు చేసారు. ఈ సంఘటనలో కూలీలు కింద పడిపోగా అందులో కుండె మార్తవాడే అనే మహిళా కూలీతో పాటు ధన్‌రాజ్ ఉడవాడే, తాజుబాయి, తాజుబాయి గోవర్ధన్ అనే నలుగురికి తీవ్రగాయాలు కాగా మరో నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. గ్రామస్తుల సహకారంతో వెంటనే వారిని తొలుత గూడూరు సిహెచ్‌సికి తరలించగా ప్రాథమిక చికిత్స అందించి ఎనిమిది మందిని తిరిగి మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్‌ల్లో తరలించారు. ప్రమాదానికి గురైన ట్రాలీఆటోలో మొత్తం 23 మంది కూలీలు ప్రయాణిస్తున్నట్లు తెలిసింది.

# డీఎల్‌పీవోగా బాధ్యతలు చేపట్టిన వెంకటప్రసాద్

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి4 (ప్రభాతవార్త) :

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎంపీవో కార్యాలయంలో డీఎల్‌పీవోగా బి.వెంకటప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను వనపర్తి జిల్లాలోని పెద్ద మందడి మండల ఎంపీవోగా పనిచేయడం జరిగిందని తెలిపారు. డీఎల్‌పీవోగా పదోన్నతిపై ఇక్కడకు రావడం జరిగిందని పేర్కొన్నారు. తనపరిధిలోని గ్రామాల ప్రజలు, అధికారులు సహకరించాలని ఆయన కోరారు.

పరకాల వార్త

## కొట్టె బాపును పరామర్శించిన నారాయణ రెడ్డి



కాటారం, జనవరి 4, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి గ్రామానికి చెందిన కొట్టె రాజమౌళి(బాపు)ను బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి పరామర్శించారు. ఇటీవల జరిగిన సంఘటన విషయంలో బాధపడుతుండడంతో వారి ఇంటికి వెళ్లి నేరుగా పరామర్శించినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా బాపు యొక్క ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి ధైర్యం నింపారు. ఈపరామర్శలో వారితో పాటు బిఆర్ఎస్ కాటారం మండల ఉపాధ్యక్షులు చీర్ల బాపిరెడ్డి, బాబు, వేణు, గోగు రాజేష్, రాము తదితరులు ఉన్నారు.

## మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపిడిఓలు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ–రాకేష్, ముఖ్య కార్యనిర్వాహణాధికారి మాకం రఘువరన్‌ను ఎంపిడిఓల సంఘం ఆధ్వర్యంలో కలవడం జరిగిందని ఎంపిడిఓల సంఘం జిల్లా అధ్యక్షులు, కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కే.అనిల్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా వారికి పూలబోకేలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ మండల పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా తక్కళ్లపల్లి ప్రమీల

పర్వతగిరి, జనవరి 4, ప్రభాతవార్త

పర్వతగిరి మండల పార్టీ బీఆర్ఎస్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా తక్కళ్లపెల్లి ప్రమీలను నియమిస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చినందుకు పార్టీ నిర్మాణానికి క్రమశిక్షణతో పనిచేస్తాని తెలియజేశారు. నాకు బీఆర్ఎస్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లూనావత్ కమల పంతులు, జట్పిటిసి బనోతు సింగ్‌లాల్, పిఏసిఎస్ ఛైర్మన్ మోటపోతుల మనోజ్‌కుమార్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ పుట్టాపురం ఏకాంతంగౌడ్, మాజీ ఎంపిపి ప్రస్తుతం గ్రంథాలయం డైరెక్టర్ రంగు రజిత, చౌటపల్లి ఎంపిటిసి మట్టపల్లి లావణ్య, మాజీ మహిళా విభాగం అధ్యక్షురాలు చెన్నూరు జయ పాల్గొన్నారు.



## ఘనంగా ఎంఎస్‌పి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాయపర్తి, జనవరి 4, ప్రభాతవార్త



రాయపర్తి మండల కేంద్రంలో మహాజన సోషలిస్టు 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి మండల ఇంచార్జి వశపాక కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎస్‌పి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి కందకట్ల విజయ్‌పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలకు అన్ని రంగాలలో సమాన వాట దక్కాలంటే మహాజన సోషలిస్టు పార్టీ అధికారంలోకి తీసుకురావడనికి కంకణ బద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల నాయకులు మచ్చ కుమార్, పీరని ప్రవీణ్, శ్రావణ్, భరత్, లాలయ్య, చిర్ర ఎల్లయ్య, రాము, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ పెద్దమ్మతల్లి వార్షికోత్సవం

పర్వతగిరి, జనవరి 4, ప్రభాతవార్త


పర్వతగిరి మత్స్య సహకారం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గంగమ్మ, పెద్దమ్మతల్లి వార్షికోత్సవంలో భాగంగా మహిళలు భోనాలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం ముదిరాజ్‌లు, బెత్త కులస్తులు కలిసి మహిళలతో పెద్ద ఎత్తున భోనాలతో తరలించారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు కుల పెద్దలు, నీరటి వెంకన్న, కొండ వెంకన్న, నూనె మల్లేషం, మొగిళి, యాకయ్య, నీరటి వీరస్వామి, కప్పు ప్రేమ్‌నధ్ ప్రత్యేక ఆహ్వానితులుగా ఉపసర్పంచ్ రంగు జనార్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

బచ్చన్నపేట, జనవరి4 ప్రభాతవార్త :

ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బందారపు లక్ష్మయ్య డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ బచ్చన్నపేట మండలశాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మహ్మద్ అంకుషావళి అధ్యక్షతన నూతన సంవత్సర డైరీతోపాటు క్యాలెండర్‌ను బుధవారం నోడల్ అధికారి డీవీఎల్ఎన్.మూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా మూర్తి మాట్లాడుతూ టీపీటీఎఫ్ నిబద్ధత కలిగిన సంఘం అని అన్నారు. విద్యారంగం అభివృద్ధికోసం, ఉపాధ్యాయుల సంక్షేమంకోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు మహ్మద్ అంకుశావళి, ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి శ్రీనివాస్, ఎన్.మహేందర్‌రెడ్డి, ఎన్.సత్యవర్ధన్‌రెడ్డి, ఎం.అంబదాస్, ఎం.యాదగిరి, కె.మల్లారెడ్డి, డి.నరసింహరెడ్డి, బి.ప్రవీణ్, మహ్మద్ కలీల్, జె.రాజేందర్, భాస్కర్, ఎం.సుధాకర్ పాల్గొన్నారు.




## రైతుబంధు సమితి అధ్యక్షులను కలిసిన వారాల

రఘునాథపల్లి, జనవరి4 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాద్‌లో తన నివాసంలో బుధవారం రఘునాథపల్లి బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల రైతు సమితి కోఆర్డినేటర్ గొరిగెరవి, నాయకులు తాటికొండ వెంకటేశ్ యాదవ్, చిక్కుడు కొమురయ్య ఉన్నారు.



## ఎమ్మెల్యే రాజయ్య అండ మనకు ఎప్పుడూ ఉంటుంది

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి4 ప్రభాతవార్త :

ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి ఎటువంటి సమస్యలు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సహకారంతో వాటి పరిష్కారానికి కృషిచేస్తామని జనగామ జిల్లా స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, టీఆర్ఎస్‌నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య అన్నారు. బుధవారంస్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ రవికి, ఎంపీపీ రేఖ గట్టయ్యలను శాలువాతో సన్మానించి పూల బోకే అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్, ఎంపీపీ మాట్లాడుతూ సమస్యలు ఏమైనా తలెత్తినా వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం టీఆర్ఎస్ నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా నియమితులైన మారపాక రవిని ఎంపీపీ దంపతులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణ, డీఎల్‌పీవో వెంకటప్రసాద్, ఎంపీవో సుధీర్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ సుకన్య, ఏపీవో ప్రేమయ్య, పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు తిరునగరి శ్రీకాంత్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టీఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయానికి కొబ్బరిచిప్పల వేలం ద్వారా రూ.2.03లక్షల ఆదాయం

పాలకుర్తి, జనవరి4 ప్రభాతవార్త :

పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 2023–24సంవత్సరం కొబ్బరి చిప్పలు పోగుచేసుకొను హక్కు బహిరంగ వేలంపాట ద్వారా రూ.2,03,000 దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో నండూరి రజనీకుమారి తెలిపారు. బుధవారం దేవస్థాన కళ్యాణ మండపంలో కొబ్బరి చిప్పలు పోగు చేసుకొను బహిరంగ వేలంపాట నిర్వహించారు. పాలకుర్తి మండలకేంద్రంకు చెందిన మామిండ్ల శోభన్‌బాబు హెచ్చుపాట ద్వారా కొబ్బరి చిప్పలు పోగుచేసుకొను హక్కు దక్కించుకున్నట్లు ఈవో తెలిపారు. దేవాలయంలో నిల్వ ఉన్న కొబ్బరి కుడుకలు క్వింటాకు రూ.5600 చొప్పున స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన చిలువేరు సత్యనారాయణ హెచ్చుపాట పాడి పొందారు. ఈ వేలంపాటలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాదుల పనులు వేసవి కాలంలోపు పూర్తి కావాలి

**-పనులు వేగంగా జరగకపోతే ఇబ్బంది అవుతుది**

**-త్వరలో దీనిపై సీఎం కేసిఆర్ సమీక్ష**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
దేవాదుల ప్రాజెక్టు పనులు వచ్చే వేసవి కాలంలోపు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. పాలకుర్తి నియోజకవర్గం దేవాదుల పనుల పురోగతిపై నేడు హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్యాకేజీ కింద నాలుగు జిల్లాలు వరంగల్, హన్మకొండ, జనగామ, మహబూబాబాద్ జిల్లాలు వస్తాయంన్నారు. గతంలో కాంట్రాక్టర్ చేయకపోతే సీఎం కేసిఆర్ వద్దకు వెళ్లి టెండర్ పెట్టించినా అనుకున్నంత ముందుకు పోవడం లేదు. వీరు లోపాలు సరి దిద్దుకొని వేసవి కాలంలో పూర్తి అయ్యేలా పని చేయాలని విజ్ఞపిన చేశారు. ఆరు నెలలోపు పూర్తి చేస్తామని హామి ఇస్తే మూడేళ్లు అవుతున్నాం కావడం లేదు. సీఎం కేసిఆర్ వద్ద మీద రివ్యూ చేస్తారు. అక్కడ రివ్యూ అయ్యేలోపు అన్ని పూర్తి చేయాలని మీరు సీరియస్‌గా తీసుకోకపోతే ఇబ్బంది అవుతుంది. అందదూ సమన్వయం చేసుకొని పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.గోపి, జనగామ జిల్లా కలెక్టర్లు శివలింగయ్య, చీఫ్ ఇంజనీర్ సుధాకర్‌రెడ్డి, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు అధికారులు పాల్గొన్నారు.



# వరంగల్ డిసిసిబి బ్యాంక్ ర్రాష్ట్రంలో నెంబర్ వన్ కావాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
లాభాల బాటలో పయనిస్తూ అనేక అవార్డులను పొందుతున్న వరంగల్ డిసిసిబి బ్యాంక్ రాష్ట్రంలో నెంబర్ వన్ బ్యాంకుగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆకాంక్షించారు. వరంగల్ డీసీసీబీ బ్యాంక్ డైరీ ఆవిష్కరణలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ డీసీసీబీ బ్యాంక్ డైరి క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ బ్యాంక్ చైర్మన్‌గా గతంలో పని చేసినందుకు ఈ బ్యాంక్ గురించి నాయకు పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రజలకు రైతులకు సేవ చేసేందుకు ఈ బ్యాంక్ మంచి అవకాశమన్నారు. అవినీతి ఆరోపణలున్న వారు డైరెక్టర్ల కోసం కొందరు వచ్చినా... నేను ఆమోదించలేదన్నారు. పాలకవర్గం మంచిది కావాలని అనుకున్నారు. ఎమ్మెల్యేలు కూడా అలాంటి ప్రతిపాధనలే చేశారు. సేవా భావంతో పని చేయండి దీంతో రాజకీయ భవిష్యత్‌లో ఉంటుందన్నారు. నేను అప్పట్లో జిల్లా పరిషత్ ప్రెసిడెంట్ కావాలి అనుకున్నా కానీ కుల సమీకరణల వల్ల డీసీసీబీ బ్యాంక్ చైర్మన్‌గా ఇస్తున్నా అని నాటి సీఎం ఎన్టీఆర్ చెప్పారు. బ్యాంక్ చైర్మన్‌గా నేను సేవ చేశాను. ఆంధ్రలో ఉన్న బ్యాంక్స్ రికవరీ చేసి బాధ పడేవాన్ని అక్కడ 80 శాతం రికవరి ఉండేది. మనం దగ్గర ఒకటి, రెండు బ్యాంకులలోనే అలాంటి రికవరి ఉండేదన్నారు. కానీ నేడు మన బ్యాంక్ వారి రికవరీలో చాలా ముందుందన్నారు. బ్యాంకు అభివృద్ధి కోసం ఎక్కడ రాజీ పడకుండా పని చేసనందుకు మిమ్మల్ని అభినందిస్తున్నామన్నారు. బ్యాంకును ఇంకా ముందకు తీసుకెళ్లాలన్నారు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పోల్చుకొని మాకు సరైన గౌరవం లేదు అని బాద పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ శుభాకాంక్షలు తెలిపారు. లాభాల బాటతో పాటు అవార్డుల పంట పండిస్తున్న మీకు మా సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ ఈ బ్యాంకు గతంలో 590 కోట్లతో 80వేల మందికి రుణం ఇవ్వగా... మంత్రి, ఎమ్మెల్యేల సహకారంతో మేం వచ్చాక ఒక లక్ష 11వేల మందికి 1193 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చామన్నారు. ఒకటో ఏడాది 350 కోట్ల రూపాయల రుణాలు ఇప్పించినందుకు జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రోత్ అవార్డు వచ్చిందన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, రైతు రుణవిమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, బ్యాంకు డైరెక్టర్లు, రైతు సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## కోర్సుల స్పాన్సర్డ్ కోటా నోటిఫికేషన్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :
కేయూ క్యాంపస్ కళాశాలలో వివిధ కోర్సుల స్పాన్సర్డ్ కోటా నోటిఫికేషన్‌ను ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ విడుదల చేశారు. వీటిలో ఎంఎల్ఐసీలో ఏడుసీట్లు (వార్షిక ఫీజు 33వేలు), ఎంఎస్సీ(బోటనీ) నాలుగుసీట్లు(వార్షికఫీజు రూ.48వేలు), 5ఇయర్ ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీలో ఆరుసీట్లు(వార్షిక ఫీజు 46వేలు), 5ఇయర్ ఇంటిగ్రేటెడ్ కెమెస్ట్రీలో ఆరుసీట్లు (వార్షికఫీజు 46వేలు)గా ఉన్నట్లు ఆసక్తిగల అభ్యర్థులు జనవరి 11వ తేదీన ఉదయం 11గంటలకు జరుగు కౌన్సిలింగ్‌కు ఒరిజనల్‌సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని దీనికి అర్హతలు అభ్యర్థులు సీపీజెట్-22లో అర్హత సాధించాలని,దరఖాస్తు ప్రాసెసింగ్ రుసుము ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులకు రూ.150, ఇతర అభ్యర్థులు రూ.200 చెల్లించాల్సి ఉంటుందని అందులో పేర్కొన్నారు.

## 2023 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :
2023సంవత్సరానికి సంబంధించిన డైరీ, క్యాలెండర్‌లను హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కార్యాలయంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్‌మిట్టల్, తెలంగాణ శాసన మండలి సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సురభి వాణిదేవి, టిఎస్ఆర్‌టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, సహాయ రిజిస్ట్రార్‌లు డాక్టర్ మాండవ నరసింహారావు, పెండ్లి అశోక్‌బాబు పాల్గొన్నారు.

## అప్పుతీర్చాలంటూ వేధించిన వ్యక్తి అరెస్టు.. రిమాండ్

శాయంపేట, జనవరి 4 ప్రభాతవార్త :
అప్పు విషయంలో వేధించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వీరభద్రరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. శాయంపేట గ్రామానికిచెందిన కుసుమ శరత్ అనే వ్యక్తి హుస్సేన్‌పల్లి రగామానికిచెందిన భూతాల సురేష్ అను అతనికి గత ఐదునెలల క్రితం రూ.20లక్షలు అప్పుఇచ్చాడని, అప్పువిషయంలో కుసుమ శరత్ అతని భార్య రమాదేవి ఇద్దరు భూతాల సురేష్‌ను తన భార్య భూతాల రాణిని డబ్బుల విషయంలో శారీరకంగా, మానసికంగా వేధించి ఇంటి డాక్యుమెంట్లు గుంజుకోవడం వల్ల సురేష్ మనోవేదనకు గురై పరువు పోయిందనే ఉద్దేశంతో పురుగుల మందుతాగి చనిపోగా కుసుమ శరత్ అతని భార్యరమాదేవిపై కేసునమోదు చేసి విచారణ అనంతరం కేసులో నిందితుడైన శరత్‌ను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ˘ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :
కేయూ డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు అదనపు పరీక్షలనియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం ఏడుగురు విద్యార్థులు మాల్ప్రాక్టీసు కింద బుక్ అయినట్లు వీరిలో నర్సంపేట డిగ్రీ కాలేజీలో ఒక ˘రు, ఇచోడాలోని ఛత్రపతి డిగ్రీ కళాశాలలో ఒకరు, వివేకానంద డిగ్రీకాలేజీలో ఐదుగురు ఉన్నట్లు తెలిపారు. ƴ జె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ సందర్శించారు.




## బాలసముద్రంలోని పిల్లల పార్కును పరిశీలించిన చీఫ్‌విప్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
వాక్ అండ్ టాక్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాలసముద్రంలోని పిల్లల పార్కును రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా పార్కులో త్వరితగతిన సుందరీకరణ పనులను చేపట్టి వెనువెంటనే పూర్తి చేయాలని హర్టికల్చర్ అధికారిని ఆదేశించారు. అలాగే నిర్వాహణ లోపంతో పాడైపోతున్న యంత్రాలను సరిచేసి నిర్వాహణ బాధ్యతను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు కూరపటి వెంకటనారాయణ, కల్పలత, సుపర్‌బజార్ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ హర్టికల్చర్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువజనోత్సవాలను ప్రారంభించిన చీఫ్‌విప్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



హనుమకొండ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజనోత్సవాలు 2023 ప్రారభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజనోత్సవాల వేదిక ద్వారా మీ లోని ప్రతిభకు పదును పెట్టిన ఉన్నత స్థాయిలో రాణించాలని ఆయన కోరారు. పట్టుదల క్రమశిక్షణ, అకుంటిత దీక్షతో యువలోకం విజయ తీరాలను చేరుకోవాలని అలాగని ఓడిపోతే ఓడిన చోటనే గెలుపు సూత్రాలను నేర్చుకొని విజయాన్ని ముద్దాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, జిల్లా యువజన అండ్ క్రీడల అధికారి గుగులోతు అశోక్ కుమార్, ఇందిరా, సారంగపాణి, కందుల సృజన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ప్రజా నాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
నేటి నుండి 6, 7వ తేదిలలో మడికొండలో నిర్వహించే ప్రజా నాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులకు పెన్షన్, ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో తెలంగాణ సాయుద పోరాటంలో మాభూమి ముందడుగు నాటకాలతో ప్రజలను చైతన్య పరిచిన చరిత్ర ప్రజా నాట్యమండలి రాష్ట్ర వ్యాప్తంగా కవులు, కళాకారులు తమ కళా రూపాలతో ప్రజలను చైతన్యం చేస్తూ మలి దేశ తెలంగాణ రాష్ట్ర సాధనలో నిళ్లు, నిధులు నియమకాలు, కావాలని కళాకారుల పాట పాడుదాం రండి ఆటపాటలతో దూందాం కార్యక్రమాలతో విశేష కృషి చేసిన చరిత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి మద్దలేష్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కొట్టపాక రవి, జిల్లా అధ్యక్షులు గడ్డం రాజనర్సు, జిల్లా సభ్యులు మాలోతు శంకర్, మాధురి, రాసమల్ల దీనకోరపల్లి జ్యోతి, మమత, రెంట్యాల శ్యామ్, సంపత్, రచన, వెంకట్, తదితరులు కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# పశుసంపదన పెరిగేతేనే దేశం సుభిక్షం

నల్లబెల్లి, జనవరి 4, ప్రభాతవార్త

పశుసంపద అనార్థంగా పెరిగేతేనే పాడిపంటలతో దేశం సుభిక్షంగా ఉండడంతో పాటు ప్రజలు సు:ఖ సంతోషాలతో ఉంటారని నల్లబెల్లి సర్పంచ్ నానబోయిన రాజారం, క్రిబ్కో ఇండియా లిమిటెడ్ వరంగల్ ఉమ్మడి జిల్లా మేనేజర్ పి.సురేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని క్రిబ్కో కంపెనీ. స్థానిక వెజిటబుల్స్ ఫ్రూట్ గ్రౌజర్స్ రైతు పరస్పర సహాయ సహకార సంఘం ఆధ్వ ర్యంలో స్థానిక పశువైద్యాధికారి పి.శ్రీనాథ్ సహకారంతో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం సహ కారంతో సంఘం అధ్యక్షుడు నాగ వెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్ రాజారాం క్రిబ్కో ఉమ్మడి జిల్లా మేనేజర్ ఉమ్మడి నరేష్‌లు మాటా ్లడుతూ అందరికీ అన్నం పెట్టే అన్నదాతలు సుభిక్షంగా ఉండా లంటే గ్రామగ్రామాన దేశవ్యాప్తంగా పశుసంపద పెరగడంతోనే సాధ ్యముపుతుందని వారు సూచించారు. సర్పంచ్ రాజారాం మాట్లాడుతూ క్రిబ్కో ఇండియా కంపెనీ వాళ్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని కాలలలో యూరి యాను అందుబాటులోకి తీసుకురా వడంతో రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా యూరియాను అందుబాటులోకి తీసుకురావడంతో రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందుబాటు లోకి వచ్చింది అన్నారు. ఈ కంపెనీ వాళ్ళ ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులు వంపిణీ చేయడం సంతోషకరం ్మన్నారు. రాబోయే రోజుల్లో మండల కేంద్రంలో ఉన్నటువంటి పశువులన్నింటికి బీమా కంపెనీ ద్వారా సమూహ బీమా చేయాలని కోరడంతో మేనేజర్ సుముకత చూపించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పశు వైద్యధికారి శ్రీనాథ్ పశువకలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మండల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి జన్ను జయరావు, సొసైటి డైరెక్టర్ లింగారెడ్డి, వార్డు సభ్యులు వీరన్న నల్లబెల్లి నందిగామ పశువైద్య సిబ్బంది స్థానికులు గోనెల నరహరి గుండాల చంద్రమౌళి రైతులు తదితరులు పాల్గొన్నారు.







# న్యాయ సేవ సంస్థ చొరవతో విద్యార్థులకు బస్సు సౌకర్యం

నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త

న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆర్టీసి అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. నర్సంపేట పట్టణ శివారు సర్వాపురంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ పట్టణంలోని కోర్టు ఎదురుగా ఏర్పాటు చేశారు. గత కొద్ది సంవత్సరాలుగా విద్యార్థులు హాస్టల్ నుంచి కళాశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతు న్నారు. కొద్ది రోజుల క్రితం నర్సంపేట జూని యర్ సివిల్ జడ్జి శిరీష, హాస్టల్‌ను సందర్శించిన సందర్భంగా విద్యార్థులు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న కళాశాలకు వెళ్లేందుకు రోజు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం న్యాయ మూర్తికి తెలిపారు. వారి నుంచి వినతిపత్రం తీసుకున్న తర్వాత తాలూకా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్టీసి డిపో అధికారులతో చర్చించారు. ఆర్టీసి అధికారులను ఒప్పించి బస్టాండ్ పక్కనే ఉన్న హాస్టల్ దగ్గర నుంచి కళాశాల వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. బుధవారం కళాశాల వరకు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సును నర్సంపేట ఆర్టీసి సివిల్ జడ్జి సాయికుమార్, ఆర్టీసి డిపో మేనేజర్ ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సువర్ణలు జెండా ఊపి ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్టీసి డిపో అసిస్టెంట్ మేనేజర్ సీతారామయ్య, నర్సంపేట, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, కార్యదర్శి షేక్ రహీముద్దీన్, కోర్ట్ అదాలత్ మెంబర్స్ మెంటూరి రవి, సిలువేరు కిరణ్కుమార్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నతంగా ఆలోచిస్తే మంచి ఫలితాలు

నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త



విద్యతో పాటు సహవిద్యాకార్యక్ర మాల్లో చురుగ్గా పాల్గొని తల్లిదం డ్రులు, గురువులు, పెద్దల పట్ల, గౌరభావం, దేశభక్తి కలిగి ఉండాలని కజాంపురం దామోదర్ అన్నారు. మోటివేషనల్ స్పీకర్ విద్యార్థులు ఎంత వర్గం నుండి వచ్చిన ఉన్నతమైన ఆలోచనలు చేస్తేనే ఉన్నతంగా ఎదగగలుగుతారని సైకాలజిస్టు మోటివేషంలో స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. నర్సంపేట బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఒరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్కారవికాస శిక్షణ కార్యక్రమంలో ప్రధానవక్తగా హాజరై ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అల్లం మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దామోదర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పాఠశాల స్థాయిలోనే చక్కటి భవిష్యత్తుకు లక్ష్యాన్ని ఏర్పరుచుకొని అందుకనుగుణంగా ప్రణాళికబద్ధంగా చదవాలని అన్నారు. మనం ఎంత పేదరికం నుండి వచ్చినా మన ఆలోచనలు ఉన్నతంగా ఉన్నప్పుడే ఉన్నతంగా ఎదుగుతామని అన్నారు. పాఠశాల స్థాయిలో విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజికాంశాలు నేర్చుకొని సక్రమమైన పరిజ్ఞానంతో ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులు, గురువులు, శ్రేయోభిలాషులు గర్వించేవిధంగా ఎదగాలని, వారికి తలవంపులు తెచ్చే విధంగ పెడరేణిలో వెళ్లకూడదని సూచించారు. అందుకోసం ఈ సమాజ గతిని ఉన్నతంగా మార్చిన ఐస్టీన్, న్యూటన్, థామస్, ఎడిసన్, సివి.రామన్, జగదీష్, చంద్రబోస్ వంటి గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు వివేకనందుకొని వంటి తత్వ వేత్తల, రాజ్యాంగ రూపశిల్పియైన డా.బిఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తరాల యగేందర్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి పెండ్యాల సురేందర్, కన్స్యూమర్ ఆక్టివిస్ట్ ఉపాధ్యాయురాలు రూపరాణి, పి.సురేందర్, స్వామి, పిఇటి శౌరి, అంసతీన, వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

నల్లబెల్లి, జనవరి 4, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయడంతో పాటు త్వరలోనే ఉపాధ్యాయులు తీపి కబురు అందుకు టారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ బుధవారం ఆ సంఘం మండల అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఉపాధ్యాయుల సమస్యలను బదిలీలు, పదోన్నతుల విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొని అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు రామచంద్రు, జిల్లా అధ్యక్షులు పీరాల మల్లయ్య, జిల్లా బాధ్యులు నాగరాజు, లాక్యానాయక్, వెంకటరాజం, నర్సయ్య, సీనియర్ ఉపాధ్యాయులు భద్రినాద్, మండల బాధ్యులు కృష్ణ పాల్గొన్నారు.

## వికలాంగులకు ట్రై సైకిల్స్ అందజేత

దుగ్గొండి, జనవరి 4, ప్రభాతవార్త



వికలాంగులను చేరదీసి మనోధైర్యం కల్పించాలని ఎంపిటిసి కొల్లూరి విజయ మోహన్‌రావు అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం అమెచోర్ రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్‌ను కట్ చేసి వికలాంగులకు ట్రైసికిళ్లు అందజేశారు. అనంతరం వృద్ధులకు, చిన్నపిల్లలకు పండ్లను పంపిణి చేశారు. మండల కేంద్రం తిమ్మంపేట, నారాయణతండా, గిర్నిబావి న్యూకాకతీయ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. తిమ్మంపేటలో గర్భిణీ స్త్రీలకు, డ్రై ఫ్రూట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, రేవూరి సురేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్, పల్లెదావఖన డాక్టర్ పృధ్వి, శానబోయిన పుష్పలీల, ఏఎన్ఎం ప్రేమలత, సీఎ రడం కవిత, సంకటి రజిత, తోటకూరి లావణ్య, బూర రామకృష్ణ, పొగాకు బాలకృష్ణ, అంబీరి రమేష్, జంగిలి రవి, కందిపల్లి శంకర్, సింగతి కార్తిక్, కోటగిరి రాజ్‌కుమార్,బాసాని అనిల్, గడ్డమీది నాగరాజు, అజయ్, రాకేష్, కక్కెర్ల ప్రమోద్, బొడిగె బాలకృష్ణ, బంక రాజు, పాలడుగుల శివ, గొర్కటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలల అభివృద్ధికి కృషి చేయాలి



నెక్కొండ, జనవరి 4 ప్రభాతవార్త

సమాజంలో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి బాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చైల్డ్‌లైన్ మండల కోఆర్డినేటర్ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో రెండు రోజుల పాటు చైల్డ్‌లైన్ వారి ఆధ్వర్యంలో బాలలకు ఉన్నటువంటి సమస్యలపైన సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఎలాంటివి వాటికి ఎలాంటి పరిష్కార సౌకర్యాలు కావాలి చదుకోవడానికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ టీమ్ మెంబర్ మమత, గ్రామ సర్పంచ్ శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకుమార్, ఉపాధ్యాయులు సురేందర్, రాజు, అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, పద్మ, గ్రేసమ్మ, ఆశ వర్కర్ సోనా, లలితా, ఆయమ్మ, సూకణి, గ్రామ పెద్దలు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## గంజాయి సేవించిన ఇద్దరు అరెస్టు

నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త

పట్టణంలోని మాధన్నపేట రోడ్డు స్మశానవాటిక వద్ద ఇద్దరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ పులి రమేష్ తెలిపారు. గంజాయి సేవిస్తున్న వేములూరి భానుప్రసాద్, మహ్మద్ రహీమద్‌లను అదుపులోకి తీసుకోగా మరో వ్యక్తి పారిపోయాడని తెలిపారు. వీరిని విచారించగా వీరి వద్ద నుంచి వంద గ్రాముల గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. తప్పించుకున్న వ్యక్తి జగదీష్ అని వీరు ముగ్గురు వారం రోజుల క్రితం మండలంలోని దాసరపల్లి గ్రామానికి చెందిన రాజాలు అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు తమ విచారణలో తేలిందని తెలిపారు.

## ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు

చెన్నారావుపేట, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో హత్య ఘటన స్థలాన్ని మరోసారి పోలీసులు బుధవారం పరిశీలించారు. ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు జంగిలి పెద్ది రాజు గెట్టు తగాదాలో సోమవారం సాయంత్రం అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు బాధ్యుడైన నిందితుడు దాసరి మార్కెండేయ పరారీలోనే ఉండిపోయాడు. కాగా ఈ ఘటనకు సంబంధించిన పలు ఆధారాల సేకరణ కోసం నెక్కొండ సీఐ హతిరామ్, చెన్నారావుపేట ఎస్ఐ తోట మహేందర్‌ల ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు. హత్య జరిగిన ప్రాంతమైన గ్రామ సమీపంలోని వ్యవసాయ బావి వద్దకు తరలివెళ్లారు. ఆప్రాంతాన్ని అంతా మరోసారి క్షున్నంగా పరిశీలించి మరికొన్ని విషయాలను నమోదు చేసుకున్నారు. నిందితున్ని ఎలాగైనా పట్టుకునేందుకు పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా ఈ ఘటనకు పాల్పడిన నిందితుడు బుధవారం సాయంత్రం పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది. మృతుడి అంత్యక్రియలు మంగళవారం రాత్రి అశ్రునయనాల మధ్య పూర్తి చేశారు.

# ములుగు జిల్లా యువత కళలలో రాణించాలి



ములుగు, జనవరి 4, ప్రభాతవార్త : ములుగు జిల్లా యువత కళలలో రాణించాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్స్‌లో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా స్థాయి జానపద నృత్యాలు, జానపద గీతాలు, కబడ్డీ, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా యువత తీసుకోవాలని ఆయన సూచించారు. ములుగు జిల్లా యువత చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించాలని ఆయన కోరారు. ఈ యువజన ఉత్సవాలలో జిల్లా స్థాయి పోటీలలో ఎంపికైన విజేతలను రాష్ట్ర స్థాయిలో పాల్గొనుటకు అవకాశం కల్పిస్తారని రాష్ట్రస్థాయి లో గెలుపొందిన వారిని జాతీయ స్థాయిలో పాల్గొనుటకు అవకాశం కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుండి ఆయా కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు వివిధ మండలాల నుండి వచ్చిన యువకులు యువజన ఉత్సవాలలో పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన జానపద నృత్యాలు జానపద గీతాలు సభను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి పి. వెంకటరమణా చారి, న్యాయ నిర్ణేతలుగా నరసింహ, తాడిచెర్ల రవి, సంధ్యారాణి, అమ్మిన శ్రీనివాసరావు, పీఈటీలు చేరాలు, మల్లయ్య, వేణు, మధు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కళాపోషకులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త



## నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**నిరుపేదల సంక్షేమమే కేసిఆర్ లక్ష్యం**

**ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్**

**జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు గై రుద్రమ దేవి అశోక్**

**భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి**

వెంకటాపూర్, జనవరి 4, ప్రభాతవార్త :
నిరుపేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కృషి చేస్తున్నారని ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్‌లు అనా న్నరు. మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో పి. భాగ్యలక్ష్మికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన బుధవారం సిఎంఆర్ఎఫ్ రూ. 60 వేల చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ చొరవతో సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేయడం జరిగింది. రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు కేసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ మేడబోయిన అశోక్, మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, జాగృతి జిల్లా నాయకులు అంతటి రాము, మాజీ సర్పంచ్ బాషబోయిన జ్ఞానేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బోధనలో టిఎల్ఎం వినియోగించడం శుభపరిణామం

- ◆విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషిచేయాలి
- ◆ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమ
- ◆దేవి అశోక్, ఏఎంఓ బద్ధం సుదర్శన్ రెడ్డి, సర్పంచ్
- ◆మేడబోయిన అశోక్, ఎం.ఈ.ఓ సామల శ్రీనివాస్




వెంకటాపూర్, జనవరి 4, ప్రభాతవార్త :
ప్రాథమిక స్థాయి విద్యా బోధనలో టిఎల్ఎం వినియోగిoచడం శుభపరిణామని ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్ అన్నారు. వెంకటాపూర్ జడ్పీహెచ ఎస్ పాఠశాల ఆవరణలో ఎంఈఓ సామల శ్రీనివాస్ అధ్యక్షతన, తొలిమెట్టు మండల నోడల్ అధికారి టి. ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధ వారం జరిగిన మండల టిఎల్ఎం కృత్యమేళ జరిగింది. ఏఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచ్ మేడబోయిన అశోక్, స్థానిక ఎంపీటీసీ జంగిలి శ్రీలత రవి కృత్యమేళకు హాజరుకాగా మొదట సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. మండలంలోని పాఠశాలల నుండి మొత్తం 211 రకాల టిఎల్ఎం ప్రదర్శనలు రావడం జరిగింది. తెలుగు, గణితం, ఇంగ్లీష్, పరిసరాల విజ్ఞాన శాస్త్రంలో 20 ఎగ్జిబిట్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయునికి టిఎల్ఎం తో బోధన సులభతరం అవుతుందని, విద్యార్థులకు మనస్సులో అత్తుకు పోతుందని అన్నారు. సమాజానికి ఉపయోగపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తయారు చేయాలని తెలిపారు. జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్ మాట్లాడుతూ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆమె అన్నారు. ఏఎంఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధిగా టిఎల్ఎం ను తయారు చేసి బోధనలో వినియోగించాలని పేర్కొన్నారు. తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాంను విజయవంతం చేయడంలో ఆర్పీలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ నోడల్ ఆఫీసర్లు జనగాం బాబు రావు, బండి సురేష్, ఎస్ఎంసి చైర్మన్ చీకుర్తి రమేష్, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ పెండ్యాల సతేంద్రం, జడ్పీహెచ్ఎస్ నర్సాపూర్ ప్రధానోపాధ్యాయురాలు మంజుల, నల్లగుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్, యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు రేణుక, శ్రీనివాస్, పీఈటీలు, న్యాయనిర్ణేతలు, వివిధ కమిటీల భాధ్యులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయుటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి**

**పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మానేశ్వర్‌రావు**

తాడ్వాయి, జనవరి 4, ప్రభాతవార్త :
ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పాశం మానేశ్వర్ రావు అన్నారు. మండలంలోని ఇందిరానగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పీఆర్టీయుటిఎస్ 2023 క్యాలెండర్‌ను మండల అధ్యక్షులు కొర్నిబెల్లి నారాయణరావు అధ్యక్షతన స్థానిక ఎంఈఓ యాపస్తంభయ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మానేశ్వర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద సంఘం పీఆర్టీయుటిఎస్ అని 75 వేల మంది సభ్యత్వం కలిగి ఉందని అన్నారు. పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని మానేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయల సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# టిటియు క్యాలెండర్ ఆవిష్కరణ

**పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి**

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టిటియు**

**టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ.సర్వర్ అహ్మద్**

**ఆవిష్కరణలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఏఎంఓ, ఎంఈఓ**

వెంకటాపూర్, జనవరి 4, ప్రభాతవార్త :
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ పాటుపడుతుందని టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్ అన్నారు. వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ ఆవరణలో బుధవారం టిటియు 2023 క్యాలెండర్‌ను ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఏఎంఓ బద్ధం సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ జంగిలి శ్రీలత రవి, సర్పంచ్ మేడబోయిన అశోక్, ఎంఈఓ సామల శ్రీనివాస్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటియు సీనియర్ నాయకులు కె. రమేష్, అబ్దుల్ రహీం, బండారి రాజమౌళి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ టి. ప్రభాకర్, ఎస్ఎంసి చైర్మన్ రమేష్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, అసిస్టెంట్ సెక్రటరీ పెండ్యాల సతేంద్రం, లక్ష్మీదేవిపేట జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బండి సురేశ్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## 7న జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష

ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో 10 వ తరగతి చదివే విద్యార్థులకు, వారిలో ఉండే ప్రతిభను వెలికితీయడానికి 10 తరగతి పబ్లిక్ పరీక్షలో మంచి మార్కులు సాధించుటకు ఈ నెల 7న జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారు ఈ నెల 19 న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి ప్రతిభ పోటీలలో పాల్గొననున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, మోడల్ స్కూల్, గురుకుల, కెజిబివి మరియు ప్రైవేటు యాజమాన్యంకు చెంది పాఠశాలల నుండి ఒక్కో పాఠశాల నుండి ఆంగ్లం, తెలుగు మాధ్యమానికి చెందిన ప్రతిభ కలిగిన ఇద్దరు లేదా ముగ్గురు పాల్గొనేటట్లు ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. 100 ప్రశ్నలతో ప్రశ్నపత్రం రూపొందిస్తున్నట్లు మరిన్ని వివరాల కోసం ఆయా పాఠశాలల సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులను సంప్రదించాలని ఆయన సూచించారు. రిజిస్ట్రేషన్‌ల కోసం సెల్ నెంబర్‌లు 9493437708 (జడ్పీహెచ్ఎస్ మల్లంపల్లి), 9441334639 (జడ్పీహెచ్ఎస్ దేవగిరిపట్నం) ర9490853542 (జడ్పీహెచ్ఎస్ కమాపురం) లను సంప్రదించాలని తెలిపారు. ఈ నెల 3 వ తేదీ నుండి 6 వ తేదీ వరకు రిజిస్ట్రేషన్‌లువాట్సాప్ గ్రూపులో నమోదు చేసుకోవాలని డీఈఓ కోరారు.

# ఈ ప్రమాదం చాలా దురదృష్టకరం

## మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది

### రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్



**చిన్నగూడూరు, జనవరి 04, ప్రభాతవార్త:** ఇటీవల కురవి మండల శివారు ప్రాంతంలో గ్రానైట్ లారీ పైనుండి బండరాయి ఆటోపై పడి ముగ్గురు ప్రాణాలు విడిచిన సంఘటన విదితమే. బుధవారం రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ మండలంలోని మంగోరిగూడెం తండాకు చేరుకొని మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను సందర్శించి ఓదార్చారు. అనంతరం ఆ కుటుంబాలకు కొంత ఆర్థిక సాయాన్ని అందచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అందిస్తున్న రైతు భీమాను మృతుడు సుమన్ కుటుంబానికి అందచేస్తామని, మిగతా ఇద్దరికి ఆపద్బాంధు పథకం ద్వారా ఆదుకుంటామన్నారు. ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడతామని బాధితులకు న్యాయం చేస్తామన్నారు. మంత్రి వెంట ఎంపీపి వల్లూరి పద్మా వెంకట్ రెడ్డి, సర్పంచ్ నరేష్, కురవి జెడ్పీటీసి బండి వెంకట్ రెడ్డి, నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, వల్లూరి కృష్ణారెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, ఎస్.కె. అఫ్జల్, మోహన్, కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, కురవి తహశీల్దారు ఇమ్మాన్యుయల్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**కుటుంబాలను ఆదుకుంటాం**

**డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్**

మండలంలోని మంగోరిగూడెం తండకు చెందిన ఆటో ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలతో పాటు గాయపడిన కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మార్పు తీసుకురావడమే బీఆర్ఎస్ లక్ష్యం

## జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్



**ఏటూర్‌నాగారం, జనవరి 04, ప్రభాతవార్త:** దేశంలో మార్పు తీసుకురావడమే టీఆర్ఎస్ లక్ష్యమని ములుగుజిల్లా పరిషత్ చైర్మన్ , బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుసుమ జగదీష్ అన్నారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క రాష్ట్రానికో , ప్రాంతానికో , భాషకో పరిమితం కాదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశ ప్రజలకు అందించడమే కేసీఆర్ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఏ పనికైనా ప్రారంభంలో అవహేలన , కష్టాలు రావచ్చని అయినా మొదలు పెట్టిన పని చివరకు విజయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ పోరిక గోవిందనాయక్, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, తుమ్మ మల్లారెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళల పట్ల జాగ్రత్తలు వహించాలి

## జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త:** వైద్య సిబ్బంది గర్భిణీ మహిళల పట్ల జాగ్రత్తలు వహించాలని జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో గత రెండు రోజుల నుండి ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ మహిళలు వైద్యుల సూచనలు పాటించాలని సమస్యలు ఏమైనా ఉంటే వైద్య సిబ్బందికి తెలియచేయాలన్నారు.

వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్రంలో ఉండి వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అంబరీష, మురళీధర్, డెమో, కెవి రాజు, మంగమ్మ, శ్రీనివాస్, పురుషోత్తం, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

జిల్లాలో రెండవ విడత నిర్వహించే కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్ తెలిపారు. కంటి సమస్య వారందరిని గుర్తించి వారికి పరీక్షలు చేసి అవసరమైతే కళ్లజోళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అంబాల అంబరీష, సుధీర్ రెడ్డి, రాజ్ కుమార్, డెమో, కెవి రాజు, శ్రీనివాస్, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన మానుకోట ఎంపీ కవిత

**మహబూబాబాద్ రూరల్, జనవరి 04, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం నుండి మరిపెడ మండల కేంద్రానికి మహబూబాబాద్ ఎంపీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత తన అనుచరులతో కలిసి వెళ్తున్న క్రమంలో బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు సమీపాన ద్విచక్రవాహనం ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూసి తన వాహనాన్ని ఆపి పోలీస్ సిబ్బంది, తన వ్యక్తిగత అంగ రక్షకులతో, పార్టీ నాయకులతో కలిసి జిల్లా ఆసుపత్రికి తరలించారు. దీంతో ఎంపీ మాలోత్ కవిత క్షతగాత్రులను ఆదుకొని మానవత్వం చాటుకుందని స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు.



# నేర పరిశోధనలో సాంకేతికతను ఉపయోగించాలి

## పోలీస్ అధికారులకు సూచించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

**మహబూబాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:** జిల్లాలో నేర పరిశోధనలో సాంకేతికతను ఉపయోగించుకొని నిందితులకు శిక్ష పడే విధంగా సమగ్రమైన సమాచారాన్ని పొందుపర్చాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీస్ అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి పెండింగ్‌లో ఉన్న కేసులు, రికార్డులను, ఫిర్యాదులకు సంబంధించిన పలు అంశాలను పరిశీలిస్తూ పోలీసు సిబ్బంది తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేరువవ్వడంలో అలసత్వం చూపకూడదని సూచించారు. ఈ తనిఖీలో ఎస్పీ వెంట డిఎస్పీ సదయ్య, పట్టణ సిఐ సతీష్, ఎస్సైలు విజయరాం, రవి, క్రాంతి కుమార్, గోపి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక నాయకుడికి శ్రామిక రత్న ఆవార్డ్



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 4:** కార్మిక సంక్షేమమే ధ్యేయంగా మందుకు నడుస్తూ వారిలో ఒక్కడిగా నిరంతరం శ్రమిస్తూ వ్యక్తి మహ్మద్ అజీమొద్దీన్ కార్మికుడిగా జీవితాన్ని ప్రారంభించి బిఎన్ ఆర్‌కేఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి హక్కులకై సంక్షేమ పథకాల కోసం సంఘ కార్మికులతో కలిసి పోరాటం చేస్తున్న అజీమొద్దీన్‌ను బిఎన్ఆర్‌కెఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలయ్య గుర్తించి తల్లి సావిత్రి భాయి పూలే జయంతి సంధర్బంగా హైద్రాబాద్ భాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాజన సాహిత్య అకాడమిక్ అధినేత కామల్ల అయులన్న ఆద్వర్యంలో ముఖ్య వక్తలు ప్రముఖ కవి జర్నలిస్టు చదిష్ చంద్ర కవి వాగ్గేయకారులు ఎంఎల్‌సి గోరేటి ఎంకన్న తెలంగాణ సాహిత్య అకాడమిక్ చైర్మన్ జూలూరి శంకర్, ప్రో:సూరెపల్లి సూజాత కేంద్ర సాహిత్య అకాడిమి యువ పరష్కార అవార్డు గ్రహీత పసునూరి రవిందర్, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు చేతు మీదుగా మహ్మద్ అజీమొద్దీన్ శ్రామిక రత్న ఆవార్డ్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ గద్దల మహేందర్, మహాజన సాహిత్య అకాడమిక్ రాష్ట్ర కోకన్వీనర్ చీరాల రాజు, రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఇంచార్జి పంకెర్ల కుమారస్వామి, జిల్లా అధ్యక్షుడు శ్రామిక రత్న అవార్డ్ గ్రహీత మూల వీర నర్సింహులు, జేరిపోతుల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# టి.ఎల్.యం. మేళాను ప్రారంభించిన ప్రముఖులు

## జడ్పీచైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్... ఎంపిపి మేకల స్వప్న

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 4:** మండలంలోని దామెర గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భాల బాలికలు దామెర లో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల బోదనోపకరణ మేళా టీచింగ్ లర్నింగ్ మెటిరియల్ మేళా కార్యక్రమంలో మొదటి రోజున జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరై ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన ప్రారంభించి సమావేశాన్ని ప్రారంభించారు. మండల అధ్యక్షురాలు మేకల స్వప్న, మండల విద్యాధికారి ఈసరి రవిందర్, జిల్లా పరిషత్ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్, హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిచైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి అనే కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని వసతులు ఏర్పాటు చేసేటట్లు ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ వివిధ పాఠశాలలకు లక్షల కేటాయించిందని మరుగు దొడ్లు టాయిలెట్లు క్లాస్ రూములు మొదలగు వాటిని ఏర్పాటు చేస్తున్న క్రమంలో ప్రభుత్వ పాటలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నడిపించాలని జెడ్పిచైర్మన్ అన్నారు. అలాగే ఉపాధ్యాయుల తయారు చేసిన తెలుగు, అగ్లం, గణితంచ ఈవి.ఎస్ బోదనోపకరణాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు బొమ్మలతో చెప్పే పాఠాలు త్వరగా అర్ధం అవుతాయని అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి ఒక్కొక్కరు నాలుగు సబ్జెక్టులకు సంబంధించి బోదనోపాకరణాలను తీసుకువచ్చారు. ఇందులో బెస్ట్ 21 ఎంపిక చేసి జిల్లా స్ధాయి మేళాకు ఎంపిక చేస్తారని అన్నారు. కార్యక్రమంలో జడ్పిచైర్మన్ తో పాటు ఎంపిపి మేకల స్వప్న వైస్ ఎంపిపి తంగడ నరేష్ ఎంపిటిసిలు రజిని వెంకన్న గొర్రె ఆదాము ఎంపిపి మండల విద్యాధాకారి ఈసారి రవీందర్ హెడ్ మాస్టర్ (నోడల్ అధికారి) సాంబ శివరెడ్డి బావుపేట్, ఎల్కతుర్తి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎల్. మనోహర్‌నాయక్, యం విజయ లక్ష్మి, సర్పంచ్ సల్ల రవీందంరెడి, హెడ్మాస్టర్ సాల్మన్ రాజు పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ గొర్రె రాధిక, సీఆర్పీలు రమేష్, రాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ అభివృద్ధి సమస్యలపై సమీక్ష సమావేశం

## పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే, కార్పోరేటర్లు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ఏఎస్ఎం కళాశాల వద్ద తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో 12, 13వ డివిజన్‌లకు సంబంధించిన అభివృద్ధి పనులు, వార్డులలోని సమస్యల పరిష్కారం, డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ నిర్మాణంపై స్థానిక కార్పోరేటర్ సురేష్ కుమార్ జోషి, కావటి కవిత, డివిజన్ అధ్యక్షులు సోలరాజు గణపతి, ఎండీ యాకూబ్, డివిజన్ల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, డ్రైనేజీలు, రోడ్లు ఇతర అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో చర్చించడంతోపాటు ప్రభుత్వం చేపట్టిన, చేపడుతున్న సంక్షేమాభివృద్ధి, అనేక పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డివిజన్ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం డివిజన్‌లోని పలువురు నాయకులు కార్పోరేటర్లు సురేష్ జోషి, కావటి కవిత ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీలోకి చేరగా వారిని ఎమ్మెల్యే నరేందర్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.








# అక్రమ లేఔట్ నిర్మాణాలు తొలగించాలి

## జిల్లా పంచాయితీ అధికారి జగదీశ్వర్



**ఐనవోలు, జనవరి04, ప్రభాతవార్త**
మండలంలోని అన్ని గ్రామాల్లో అక్రమ లేఔట్ నిర్మాణాలను తొలగించాలని జిల్లా పంచాయితీ అధికారి జగదీశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని పంతిని గ్రామంలో అక్రమ లేఔట్ ప్లాంట్లను సందర్శించి హద్దు రాళ్లను, ప్రహరీ గోడను తొలగించాలని పంచాయితీ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్మాణం చేపట్టిన అక్రమ లేఔట్లను తొలగించాలని డిపివో ఉత్తర్వులు జారీ చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ కర్మిళ్ల ప్రేమలత పూర్ణచందర్‌రావు ఎంపీవో రఘుపతిరెడ్డి, కార్యదర్శి తబుసు న్నమ్, సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు ఆదర్శం-ఎమ్మెల్యే అరూరి

## కళ్యాణలక్ష్మి,షాదీముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఐనవోలు,ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని మాట్లాడారు .త్రాగు, సాగు నీరు, విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాల్లో తెలంగాణను సీఎం కేసీఆర్ ప్రథమ స్థానంలో నిలిచేలా చేశారన్నారు. అందుకే ఇతర రాష్ట్రాలు సీఎం కేసీఆర్ పాలనను కోరుకుంటున్నాయన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 26మంది లబ్దిదారులకు రూ.2603016లతో పాటు రూ.1,80000ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,తహశీల్దార్ రాజేష్,వైస్ ఎంపీపీ తంపుల మోహన్, మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్,జడ్పి కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ,మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలీ, స్థానిక సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఎంపీటీసీ కొత్తూరి కల్పన, ఆర్‌వ మల్లయ్య, ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్,నాయకులు నరేష్, కొమురయ్య, సురేష్, అరుణ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నడికూడలో పోలీసు కళాబృందం అవగాహన ప్రదర్శన



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో పోలీసు కళాబృందం వారు వరంగల్ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు వివిధ అంశాలపై అవగాహన ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పరకాల సీఐ పుల్యాల కిషన్,ఎస్ఐ ప్రశాంత్‌బాబు పాల్గొన్నారు.సీఐ మాట్లాడుతూ కరోనా వైరస్ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు పోవద్దని మద్యం,గుట్కా,గంజాయి వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని తల్లి దండ్రులు కూడా పిల్లలపై దృష్టి పెట్టాలని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.

రోడ్డు పై ప్రయాణించేపుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో తెలియదు కాబట్టి జాగ్రత్తలు పాటించి అలాగే వాహనదారులు కూడా అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు.పోలీసు కళాబృంద ద్వారా తెలిపిన అంశాలను ప్రజలు దృష్టిలో పెట్టుకోవాలని గ్రామ ప్రజలకు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో ప్రజలకు సైబర్‌క్రైమ్,రోడ్డు ప్రమాదాలు,డయల్ 100,మూఢనమ్మకాలు,బాల్యవివాహాలు,గుట్కా గంజాయి వంటి మత్తు పదార్థాల ద్వారా వచ్చే నష్టాలను మరియు వివిధ అంశాలను నాటికాల ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కొత్తూరి జాన్సన్

**ఐనవోలు,జనవరి04,ప్రభాతవార్త**
మండల కేంద్రంలో అయ్యన్న కాకతీయ ఆటోడ్రైవర్ యూనియన్ అధ్యక్షుడిగా కొత్తూరి జాన్సన్‌ను ఎన్నుకున్నారు.ఆ యూనియన్ కార్మికులు సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా కుంభం రాజ్‌కుమార్,కార్యదర్శిగా ఫైండ్ల యాదగిరి,సహాయ కార్యదర్శిగా గద్దం రాజు,కోశాధికారిగా నాతి సంపత్‌కుమార్‌లతో పాటు ముఖ్య సలహాదారులు,కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

# ఎఫ్ఎల్ఎన్ బోధనాభ్యాసన సామిగ్ర ప్రదర్శన





**వేలేరు ప్రభాతవార్త జనవరి 4:**
మండల విద్యావనరుల కేంద్రం వేలేరులో మండల స్థాయి తొలిమెట్టు బోధనాభ్యాసన సామిగ్రి ప్రదర్శనను ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి మహేష్ నాయక్ అధ్యక్షతన ముఖ్య అతతిదిగా ఎంపిపి కేసిరెడ్డి సమ్మిరెడ్డి ఎంపిడివో జవహార్ రెడ్డిలు పాల్గొని కాంప్లెక్స్ హెచ్ఎం లు నాగకుమారి నవీణ్‌కుమార్‌లు కలిసి బుదవారం ప్రారంభించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రదర్శించిన బోదానాభ్యాస పరికరాలను తిలకించారు. విద్యార్థులతో బోదనాభ్యాస పరికరాలను తిలకించారు. ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని వారు అభినందించారు. ముగింపు సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సామార్థ్యాల పెంపుదలకు తెలంగాణ ప్రభుత్వం తొలిమెట్టు వేసిందని ఈ కార్యక్రమాల విజయానికి ఉపాధ్యాయులు వ్యయం లేకుండా తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉన్న సామాగ్రితో బోదనాభ్యాస పరికరాలను తయారు చేయాలని, పరికరాల తయారీని వాటి ఉపయోగాన్ని వారి వారి పాఠశాలలకే పరిమిత కాకుండా ఇతర పాఠశాలలో కూడా ఈ తయారీ ఉపయోగ పడుతుందని అన్నారు. మండల స్థాయిలో విజేతలైన 30టిఎల్ఎం లకు ప్రశంశా పత్రాన్ని ఇచ్చి వీటిని జిల్లా స్థాయికి పంపించడం జరుతుందని అన్నారు. ఈ కార్యక్రంలో మండలంలోని ప్రభుత్వం ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు, ఆర్పీలు, సిఆర్పీలు, మోగిలి చర్ల శ్రీనివాస్, సిహెచ్ రాజ్ కుమార్, వెంకటేష్, కె.రాజ్ కుమార్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజానాట్య మండలికి అధిక సంఖ్యలో పాల్గొనాలి

**ఎల్కతుర్తి, ప్రభాతవార్త, జనవరి 04**
మండల కేంద్రంలో ప్రజానాట్య మండలి వాల్ పోస్టర్‌ను స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఐ నాయకులు గద్దం రాజ్ నర్స్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 5,6,7 తేదీల్లో మండికొండలో జరిగే ప్రజానాట్యు మండలి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యమంలో కొంటెపాక రవి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్, మర్రి విజయ్, నార్లగిరి ఆనందం నాగరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త



# ప్రజలు బీజేపీవైపు చూస్తున్నారు

## -కార్యకర్తలు ధృడసంకల్పంతో పనిచేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో వర్చువల్‌గా జరిగే బూత్ మహా సమ్మేళనం దిగ్విజయం చేయాలని సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశం బీజేపీ జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా సమావేశానికి ముఖ్య అతిథులుగా జగనామ నియోజకవర్గ పాలక్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జనగామ నియోజకవర్గ అసెంబ్లీ ప్రబారి ఎస్.హరిశంకర్‌గౌడ్, బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీజేపీ జెండా జనగామ నియోజకవర్గంలో ఎగురవేస్తామని, దీనికి కార్యకర్తలు ధృఢసంకల్పంతో పనిచేయాలన్నారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, ప్రజాసమస్యలపై నిరంతరం కార్యకర్తలు పోరాటం చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని, ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ పాలక్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి, అసెంబ్లీ ప్రబారి హరిశంకర్‌గౌడ్‌లను జిల్లాపార్టీ తరుపున ఘనంగా సన్మానించారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి, రాష్ట్రనాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బురుగు సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్తా, పార్లమెంట్ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# జంగిటి నరేష్‌కు జాతీయ సేవారత్న అవార్డు

బచ్చన్నపేట, జనవరి4 ప్రభాతవార్త :



ఎన్‌హెచ్‌ఆర్‌సి జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి నరేష్ బుధవారం హైదరాబాద్‌లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మహాజన సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో సోషల్ ఆక్టివిటీ విభాగంలో సేవారత్న జాతీయ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన సాహిత్య నిపుణులు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అవార్డు ప్రధానోత్సవ రూపకర్త, మహాజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కో కన్వీనర్ గద్దల మహేందర్‌లకు హృదయపూర్వకం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు గోరేటి వెంకన్న, జూలూరి గౌరీశంకర్‌లు జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న జంగిటి నరేష్‌ను అభినందించారు. సేవలలో ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో సేవల విభాగంలో పెద్దల సభలో స్థానం ఉంటుందని కొనియాడారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్‌స్కూల్ విద్యార్థుల ఎంపిక

రఘునాథపల్లి, జనవరి4 ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి యువజనోత్సవాలలో భాగంగా జానపద నృత్యపోటీలకు రఘునాథపల్లి మండలంలోని వెల్ది మోడల్‌స్కూల్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వాసం వెంకటేశ్వర్లు తెలిపారు. జనగామ జిల్లా యువజన సాంస్కృతిక, క్రీడలశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజనోత్సవాలు జనగామ జిల్లాకేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసంద్భర్భంగా జానపద నృత్యపోటీలలో వెల్దిమోడల్‌స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలిచి రాష్ట్రస్థాయి యువజనోత్సవ పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయబృందం విద్యార్థులను అభినందించారు.

# రేంజర్ల రాజేష్, బైరినరేష్‌లపై పీడీయాక్టు నమోదుచేయాలని రాస్తారోకో

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి4 ప్రభాతవార్త :

హిందూ దేవి దేవతలను చదువులతల్లి సరస్వతి దేవిని కించపరుస్తూ హిందూవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన హిందూ ద్రోహులు రేంజర్ల రాజేష్, బైరి నరేష్‌లపై పీడీయాక్టు నమోదు చేయాలని డిమాండ్‌చేస్తూ పురోహితులసంఘం, ఆర్యవైశ్యసంఘం, భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్, అయ్యప్పసేవా సమితి అఖిల భారతీయ అయ్యప్ప ప్రచార సభ వారి ఆధ్వర్యంలో మండలంలోని శివునిపల్లి గ్రామ బొడ్రాయి వద్దనుంచి స్థానిక బస్టాండ్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించిన అనంతరం అండర్ బ్రిడ్జివద్ద నుంచి పాదయాత్ర నిర్వహించి బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సనాతన



హిందూ ధర్మం వెలిసిన భారతదేశంలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా, హిందూ దేవి దేవుళ్లను కించపరిచినట్లు మాట్లాడుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. నాస్తికులైన రాజేష్, నరేష్‌లు అన్నిమతాల దేవుళ్లను విమర్శించకుండా కేవలం హిందూ దేవుళ్లను ఉద్దేశపూర్వకంగా విమర్శించడం సిగ్గుచేటన్నారు. అన్నిమతాలలను సమానంగా గౌరవించాలని ఇతర మతస్తుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడవద్దని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విషయం ప్రతీ ఒక్కరు గమనించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ ఇద్దరిపై పీడీయాక్టు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పురోహితులు వినయ్‌శర్మ, శేఖర్‌శర్మ, మోహన్‌శర్మ, ఆర్యవైశ్యులు పాలకుర్తి సోమశేఖర్, గోలి రాజశేఖర్, పార్శి కృష్ణారావు, గోలి ప్రశాంత్, వీహెచ్‌పీ మండల అధ్యక్షులు కూరోజు సదానందచారి, ప్రధాన కార్యదర్శి కత్తిశ్రీనివాస్, అందె వేణు, ఇనుగాల గణేష్‌రెడ్డి, గుర్రపు అరవింద్, అఖిలభారత అయ్యప్ప ప్రచార సభ జిల్లా అధ్యక్షులు వీరయ్య, రాష్ట్ర ఈసీ మెంబర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెసరు సారయ్య పాల్గొన్నారు.

# ప్రతీఒక్కరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలి

జనగామ టౌన్, జనవరి4 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని జనగామ సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్‌చేశారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా సమావేశానికి ముఖ్య అతిథిగా కనకారెడ్డి హాజరై మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు టీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పథకం జనగామ పట్టణంలో ఏ ఒక్కరికి అందలేదన్నారు. జనగామ పట్టణం రోజురోజుకు విస్తరిస్తు కుటుంబాలు పెరుగుతున్న పేదలు



ఇంటి అద్దెలు వేల రూపాయలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అయినా నియోజకవర్గ ఎమ్మెల్యే పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసే విషయంలో విఫలమయ్యారని విమర్శించారు. పట్టణంలో ప్రభుత్వ స్థలాలు ఉన్న వాటిలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మాణం చేయకపోవడానికి ఆంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. పట్టణంలో ఇల్లులేని నిరుపేదలు డబుల్‌బెడ్‌రూం ఇండ్లకోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని సంవత్సరాలు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు ఆ దరఖాస్తులను పరిశీలించకపోవడం వారి అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే వెంటనే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేదలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బొట్ల శేఖర్ సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పట్టణ కమిటీ సభ్యులు ఎండి.అజారుద్దీన్, బాల్నే వెంకటమల్లయ్య, కళ్యాణం లింగం, బొట్ల శ్రావణ్, పందిళ్ల కళ్యాణి పాల్గొన్నారు.

# సామాజిక న్యాయమే ఎంఎస్పీ లక్ష్యం

జఫర్‌గడ్, జనవరి4 ప్రభాతవార్త :

సామాజిక న్యాయమే అన్నివర్గాల ప్రజలకు ఎజెండాగా మహాజన సోషలిస్టు పార్టీ నిర్మించడం జరిగిందని మండల ఇన్‌చార్జి మహాజన సోషలిస్టు పార్టీ ఇన్‌చార్జి చింత ఎల్లస్వామి అన్నారు. ఆవిర్భావ దినోత్సవ ఎంఎస్పీ జెండాను ఎగురవేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అంధులకు లిపిని కనుగొని వారి జీవితాల్లో వెలుతురు నరపసాదించిన లూయిస్ బ్రెయిలీ జన్మదినం సందర్భంగా ఒక బలమైన లక్ష్యం సిద్దాంతంతో ఏర్పాటైన మహాజన సోషలిస్ట్ పార్టీ అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ప్రజలందరికి అందించి రాజ్యాంగ ప్రవేశికను మేనిఫెస్టోగా చేసి చేసుకుని ముందుకుసాగి దొరల రాజ్యాన్ని కూల్చి



పేదల రాజ్యాన్ని మందకృష్ణ నాయకత్వంలో సామాజిక న్యాయాన్ని అందిస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి తాటికాయల హరికృష్ణ, గబ్బెట ఎల్లస్వామి, చరణ్, కె.రాజు, తేజ కుంటాల రాజు, గుడ్డేటి రాజు పాల్గొన్నారు.

**-రఘునాథపల్లిలో..:**

సామాజిక స్థాపనే మహాజన సోషలిస్టు పార్టీ లక్ష్యమని మహాజన సోషలిసుట పార్టీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్ అన్నారు. బుధవారం పార్టీ పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల ఇన్‌చార్జి సుంచు సురేందర్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను పార్టీ జిల్లా నాయకులు మహ్మద్ రఫీ ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొయ్యడ మల్లేశ్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లానాయకులు కొడిదేటి కుమార్, రాగుల అశోక్, యంగిలి నాగేష్, కొమ్మగళ్ల కృష్ణ, మచ్చ అబ్బయ్య, దర్శనాల రవి, జేరిపోతుల దేవస్వామి, తాళ్లపల్లి ఎల్లయ్య, కొయ్యడ భిక్షపి, కట్కూరి యాదగిరి, ఐలోని యాదగిరి, గడ్డం ఆనందం, బైరపాక నర్సింగరావు, కొంగరి వెంకటేష్, కొయ్యడ భాస్కర్, కొయ్యడ ఎల్లస్వామి పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరం

రఘునాథపల్లి, జనవరి4 ప్రభాతవార్త :

గ్రామాభివృదిధకి అందరి సహకారం అవసరమని మండలంలోని రామన్నగూడెం సర్పంచ్ రేగాటి రవీందర్ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభలో గ్రామస్తులు సమస్యలు ఏకరువు పెట్టారు. గ్రామసభకు అధికారులు ఎవరూ రాకపోవడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తంచేశారు. ఏఈవో గ్రామసభకు ఎందుకు రాదని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామంలో మిషన్‌భగీరథ నీళ్ల సక్రమంగా సరఫరా కావడంలేదని స్థానికులు గ్రామసభ దృష్టికి తీసుకరాగా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, సమస్య జఠిలం కాకుండా ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేస్తున్నామని సర్పంచ్ వివరించారు. లీకేజీలు అరికట్టాలని, అపరిశ్రుత సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు డిమాండ్‌చేశారు. గ్రామస్తులు ఇంటిపన్ను, నల్లాపన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. గ్రామంలో పేరుకపోయిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి ఎండి.యాకుబి, మాజీ సర్పంచ్ ఎండి.యాకుబ్, ఉపసర్పంచ్ నాగం శ్రీనివాస్, వార్డుసభ్యులు హుస్సేన్, బి.మదర్, అల్లిసాబ్, శ్రీనివాస్‌రెడ్డి, మంజుల, సత్యవతి, కారోబార్ రాజు పాల్గొన్నారు.



# గొంతెమ్మ గుట్ట జాతరను విజయవంతం చేయాలి

**-జాతర ప్రతులను ప్రదర్శించిన కమిటీ సభ్యులు**

కాటారం, జనవరి 4, (ప్రభాతవార్త)

ఈనెల 20శుక్రవారం నుండి 22ఆదివారం వరకు నాయకపోడు తెగ తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ప్రతాపగిరి కోటలో గొంతెమ్మ గుడి, పాండవుల దొరా దగ్గర బహుళ త్రయోదశి శుక్రవారం రోజు నుండి జరిపే లోఖ్యదేవర గుట్ట జాతరలో గొంతెమ్మ కొల్లుగుంట పాండవుల దేరా పాండవుల భేరి, గొంతెమ్మ దొనబండల గుడిని, శ్రీ కృష్ణుని పాదాలు, గుడివెనుక రాతిపై చెక్కిన లక్ష్మీదేవర చిత్రం పాండవుల పాదముద్రలు దర్శించుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. ఈమేరకు జాతరకు సంబంధించిన గోడ ప్రతులను బుధవారం వారు ఆవిష్కరింపజేశారు.



కావున భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని గొంతెమ్మ, పాండు రాజుల ఆశీర్వాదం పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో నిర్వాహణ కమిటీ సభ్యులు గుంటి కిష్టయ్య, పోలం సంతోష్, దయ్యం వినోద్, చింతల సమ్మయ్య, పిట్టల మధునయ్య, ఆదివాసీ నాయకపోడ్ సీనియర్ నాయకులు మేకల తిరుపతి, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి రాంనేని సురేందర్, నాయకపోడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి మల్లేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొరిగె కిరణ్, ఆదివాసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలకాని సమ్మయ్య, ఆదివాసీ నాయకులు బోద శివ, కుడిమేత చిన్న సమ్మయ్య ఉన్నారు.




## పది విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

కాటారం, జనవరి 4, (ప్రభాతవార్త)



కాటారం మండలంలోని చింతకాని గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోరిక మేరకు నూతన సంవత్సరం సందర్భంగా కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. అలాగే ఈసంవత్సరంలో 10/10గ్రేడ్ సాధించే విద్యార్థులకు రూ.1116 నగదు బహుమతిని అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఆంజనేయులుతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంను ప్రజలకు అందిస్తాం

భూపాలపల్లి, జనవరి 04, (ప్రభాతవార్త)

సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయంను ప్రజలందరికి అందించటంతో పాటు అన్ని వర్గాలకు న్యాయం చేసే మహాజన రాజ్యంను నిర్మిస్తామని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో మహాజన సోషలిస్టు పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంకు నియోజక వర్గ ఇంచార్జ్ గాజుల భిక్షపతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా అంబాల చంద్రమౌళి పాల్గొన్నారు. అందులకు లిపిని ప్రసాదించి వారి జీవితాలలో వెలుగులను అందించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ జన్మదినం సందర్భంగా మహాజన నేత మంద క్రిష్ణమాదిగ మహాజన సోషలిస్టు పార్టీని ఆవిర్భవించటం జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న మాట్లాడుతూ ఆ బ్రెయిలీ అందులకు అక్షరాలు అందించి వెలుగులను ఇస్తే నూటికి పైగా ఉన్న అణగారిన వర్గాలకు 90 శాతం వెలుగులను ప్రసాదించే విధంగా పోరాటాలు ఆందోళన కార్యక్రమాలను చేపట్టి హక్కులను సాధించిన ఘనత మంద క్రిష్ణమాదిగకు చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్‌కుమార్, నాయకులు బొల్లి బాబు, నోముల శ్రీనివాస్, మేకల రమేష్, అంతడుపుల సురేష్, విజయక్క, నక్షత్రక్క, సిద్ధూ, నేర్పటి అశోక్, మంద తిరుపతి, చంటి, రాజేందర్, మొగిలయ్య పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి**

**-అయ్యప్ప దీక్షా పరులకు అన్నదానం ఏర్పాటు**

కాటారం, జనవరి 4, (ప్రభాతవార్త)

మంథని నియోజకవర్గ ప్రజలు అయ్యప్ప స్వామి కరుణ కృప వల్ల సుభిక్షంగా ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి కోరుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా కాటారం మండలకేంద్రంలోని శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నారాయణ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం అయ్యప్ప దీక్షాపరులకు అన్నదానం(భిక్ష)ను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు నాయకులు, అయ్యప్ప దీక్షాపరులు తదితరులు పాల్గొన్నారు.



## యువత క్రీడల్లో రాణించాలి

**-కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి**

పలిమెల, జనవరి 4, (ప్రభాతవార్త)



కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా పలిమెల మండలకేంద్రంలో కార్డన్‌సర్చ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ తెలబోయిన కిరణ్ పాల్గొన్నారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ..అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని, మావోయిస్టులకు సహకరించ వద్దని తెలిపారు. పిల్లలను ఉన్నతంగా చదివించాలని గ్రామస్థులకు సూచించారు. పిల్లలను ఉన్నత మార్గంలో పెంచాలని వారికి మంచి భవిష్యత్తును కల్పించాలని కోరారు. అనంతరం గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పలిమెల ఎస్ఐ అరుణ్, సివిల్ పోలీసులు, సిఆర్పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

# ఓట్ల ప్రచారం కోసం మహనీయుల పేర్లను వాడుకోవడం సిగ్గు చేటు

**-సావిత్రిబాయి ఆశయ సాధనకు కృషి చేసిన ఘనత దుద్దిళ్ల కుటుంబానిదే**

**-లాయర్ దంపతుల హత్యను సమర్థించిన పుట్ట మధుపై కేసు నమోదు చేయాలి**

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య డిమాండ్**

కాటారం, జనవరి 4, (ప్రభాతవార్త)

సావిత్రిబాయి పూలే, మహనీయుల చరిత్ర, మహిళల చైతన్యం అంటూ ఓట్ల ప్రచారం చేసుకోవడం పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధుకే చెల్లిందని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్ అన్నారు. బుధవారం కాటారం మండలకేంద్రంలో మీడియా



సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈప్రాంతంలో విద్యా వ్యాప్తికై గ్రామ గ్రామానికి పాఠశాలలు జూనియర్ కళాశాలలు, మోడల్ పాఠశాలలు, కస్తూరిభా పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఆశ్రమ పాఠశాలలు మంజూరు చేయించి, సావిత్రిబాయి ఆశయ సాధనకై కృషి చేసిన ఘనత శ్రీపాదరావు, శ్రీధర్‌బాబులకే దక్కిందని పేర్కొన్నారు. దొర కేసిఆర్ కింద పని చేస్తూ బహుజనం వాదం, బ్రాహ్మణిజం అంటూ ఎలక్షన్‌ల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. లాయర్ దంపతుల హత్యను సమర్థించిన పుట్ట మధుపై కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీలో ఉండి, సహాయ మంత్రి హోదాలో ఉండి, ఈప్రాంతానికి ఒక్క రూపాయి నిధులు కేసిఆర్ ప్రభుత్వం నుండి తేలేని జెడ్పీ ఛైర్మన్‌లు జిపి ఛైర్మన్‌లుగా మారారని అన్నారు. ఈప్రాంతానికి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌ల పదవులను, కాళేశ్వరం టెంపుల్ ఛైర్మన్ పదవులను ఇవ్వకుండా, జెడ్పీ నిధులను ఇతర ప్రాంతాలకు సైతం తరలిస్తున్న కేసిఆర్ దొరను ఎదిరించలేని జెడ్పీ ఛైర్మన్‌లు ప్రతిపక్ష నేత శ్రీధర్‌బాబును విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు వాస్తవాలు గుర్తించి ప్రజా నాయకుడు శ్రీధర్‌బాబుకే పట్టం కడతారని ధీమ వ్యక్తం చేశారు. ఈసమావేశంలో ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మహేష్ రవీందర్ రావు, కొత్తపల్లి సర్పంచ్ రఘురాం, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, అజ్మీర శ్రీకాంత్ నాయక్, నాయకులు ఐత రాజిరెడ్డి, గడవేన దేవేందర్, బాంపెల్లి రాజేందర్, గట్టు సమ్మయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## నీటి సౌకర్యం కోసం గొంతెమ్మ గుట్టపై అధికారుల సర్వే

కాటారం, జనవరి 4, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని గొంతెమ్మ గుట్టపై ఈనెల 20నుండి 22వరకు జరగనున్న లక్ష్మీదేవర బోనాలు, పట్నాలు, శ్రీ కృష్ణుని కళ్యాణం జాతర సందర్భంగా జియాలజికల్ అధికారులు సర్వే చేపట్టారు. జాతరకు వచ్చే ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కోసం బోరు వేయడానికి అనువైన స్థలాన్ని గుర్తించడానికి సర్వే నిర్వహించడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు. ఈసర్వేలో చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మిర్చిపంటలో సమగ్ర సస్రక్షణ పద్ధతులు అవలంభించాలి

**-జాతీయ స్థాయిలో నమోదు**

**కాబడిన పురుగు మందులు**

**మాత్రమే పిచికారి చేయాలి**

**-సందర్శించిన శాస్త్రవేత్తల బృందం**

*రేగొండ, జనవరి 4, ప్రభాతవార్త*

రేగొండ మండలకేంద్రంలోని రంగయపల్లి గ్రామంలో మిరపలో ఆశిస్తున్న తామర పురుగు ఉధృతిపైన బుధవారం జాతీయ శాస్త్రవేత్తల బృందం క్షేత్రస్థాయి సందర్శన చేపట్టారు. డాక్టర్ వి.శ్రీధన్ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త కీటక విభాగం ఐఐహెచ్ఆర్ బెంగుళూరు మాట్లాడారు. క్షేత్రస్థాయి సందర్శనలో డాక్టర్ వి.వెంకట రమణప్ప, సీనీయర్ శాస్త్రవేత్త ఫెథాలజీ విభాగం, ఐఐఎస్ఆర్ బెంగళూర్ డాక్టర్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త సునీత, రవిశంకర్, కే.వేణుగోపాల్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, వరంగల్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, రమేష్, మహేష్, ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి, సర్పంచ్ దగ్గు సంధ్యారాణి-వెంకన్న, రంగయ్యపల్లి రైతులు గంధం శ్రీనివాస్, పోల్లురి సంపత్ రావు, మిరపసాగు చేసే రైతులు పాల్గొన్నారు.



## ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్**

*చిట్యాల, జనవరి 4, ప్రభాతవార్త*



డబెల్ బెడ్‌రూం నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్ అధికారులను ఆదేశించారు. మండలంలోని గోపాలపురంలో అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను ఆయన బుధవారం సందర్శించి పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన గృహ నిర్మాణాల పనులు నిలిచిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నిలిచపోయిన పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని అన్నారు. సంబంధిత శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట స్పెషల్ ఆఫీసర్ శైలజ, ఎంపిడిఓ రామయ్య, ఏపిఓ అలీమ్, సర్పంచ్ దుప్పటి రజిత-శ్రీనివాస్, లబ్దిదారులు ఉన్నారు.

## బిఎస్‌పి మండల అధ్యక్షునిగా రాజేందర్ ఎన్నిక

*చిట్యాల, జనవరి 4, ప్రభాతవార్త*




బిఎస్‌పి మండల అధ్యక్షునిగా మండలకేంద్రానికి చెందిన సరికొమ్ముల రాజేందర్‌ను నియమించినట్లు ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు దూడపాక సుమన్, జిల్లా నాయకుడు కొయ్యడ దామోదర్, నియోజకవర్గ ఇంచార్జ్ పొన్నం భిక్షపతిలు తెలిపారు. ఉపాధ్యక్షునిగా అంకుశ్వరపు మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా రత్న విష్ణు, ఆర్గనైజర్ సెక్రటరీగా సిద్ధంకి భాస్కర్, కోశాధికారిగా జవహర్‌లాల్ నాయక్‌లను ఎనుకోవడం జరిగిందని తెలిపారు. అజయ్, కిషన్, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన చల్లగరిగ నాయకులు

*చిట్యాల, జనవరి 4, ప్రభాతవార్త*

తెలంగాణ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారిని మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన పలువురు నాయకులు హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిశారు. బోకేలు ఇచ్చి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మధుసూదనాచారిని కలిసిన వారిలో నాయకులు చింతల రమేష్ ముదిరాజ్, కొత్తపల్లి శ్రీనివాస్, బొంకూరి సమ్మయ్య, గొల్లపల్లి రాజు, మొగు ఉపేందర్, కోడెపాక రమేష్, తొనుగర్ బాబు నాయక్, రంజిత్, వేణు, వంక శ్రీదేవి తదితరులు ఉన్నారు.



## కార్మిక హక్కుల సాధనకు కృషి చేస్తాం

*భూపాలపల్లి, జనవరి 04, ప్రభాతవార్త*



సింగరేణి కార్మికుల హక్కుల సాధనకు సమిష్టి కృషి చేస్తామని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి మాజీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య వెల్లడించారు. బుధవారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను గుర్తించి వాటి విషయంలో యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుటకు కృషి చేయటం జరుగుతుందన్నారు. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు బి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్యలు మాపై నమ్మకంతో 9 మందితో కమిటీ వేసారని, వారి ఆదేశాల మేరకు కార్మికుల కోసం పనిచేస్తామని అన్నారు. తమను నియమించినందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నం సమ్మిరెడ్డి, నల్లబెల్లి సదానందం, మిరుపాల నర్సింగరావు, మండ సంపత్, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ టీపీ పట్టణ కమిటీ నియామకం

*భూపాలపల్లి, జనవరి 04, ప్రభాతవార్త*



వైఎస్సార్ టీపీ భూపాలపల్లి పట్టణ కమిటీని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ బుధవారం ప్రకటన విడుదల చేశారు.



భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడిగా కస్తూరి రమేష్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా కనుమల్ల రాజులను నియమించినట్లు వెల్లడించారు. ఇద్దరు సైతం వైఎస్సార్ టీపీలో చురుకుగా పనిచేస్తున్న క్రమంలో పార్టీ గుర్తించి పట్టణ కమిటీ భాద్యతలను అప్పగించటం జరిగిందని అన్నారు. తన నియామకంకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితున్ని పరామర్శించిన జెడ్పీటీసీ

*చిట్యాల, జనవరి 4, ప్రభాతవార్త*

మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన దండ సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ ఓప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ గొర్రె సాగర్, వైస్ ఎంపిపి నిమ్మగడ్డ రాంబాబులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*గణపురం, జనవరి 4, ప్రభాతవార్త*

మండలంలోని భూపాలపల్లి-పరకాల ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని లారీ ఢీకొని మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి కర్కపల్లి ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ వివరాల ప్రకారం భూపాలపల్లి జిల్లా నందిగామ గ్రామానికి చెందిన కోపెల మురారి హన్మకొండ నుండి తన స్వగ్రామం భూపాలపల్లికి వస్తుండగా భూపాలపల్లి నుండి పరకాల వెళ్తున్న లారీ ఏపి07టిఎఫ్7489కర్కపల్లి సమీపంలో ద్విచక్ర వాహనంను ఢీకొట్టడంతో మురారి అక్కడికక్కడే మరణించాడు. పూర్తి వివరాలు సేకరించి మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

*భూపాలపల్లిరూరల్, జనవరి 04, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలం నాగారం గ్రామానికి చెందిన తాటి వెంకటరాజంగౌడ్ (40) తాటిచెట్టుపై నుండి పడిన సంఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. తాటిచెట్టుపై నుండి ప్రమాదవశాత్తు జారీ పడటంతో తీవ్రంగా గాయపడిన వెంకటరాజంగౌడ్‌ను పరకాలలోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. గాయాలకు గురైన వెంకటరాజంగౌడ్‌కు భార్య స్వప్న, కుమారుడు కార్తీక్, కూతురు రమ ఉన్నారు.

## భూపాలపల్లి రెండవ ఎస్ఐగా ప్రశాంత్

*భూపాలపల్లి, జనవరి 04, ప్రభాతవార్త*



భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ రెండవ ఎస్ఐగా ప్రశాంత్ బుధవారం పదవి భాద్యతలు చేపట్టారు. జిల్లాలోని మల్హర్ మండల ఎస్ఐగా పనిచేసిన ప్రశాంత్‌ను భూపాలపల్లికి బదిలీ చేయగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్‌ను రాజకీయ నాయకులు, యువజన సంఘాల నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

# ఘనంగా ఆంజనేయస్వామి వార్షికోత్సవ వేడుకలు

**- బీచురాజుపల్లిలో ఆధ్యాత్మిక శోభ**

*మరిపెడ, జనవరి 04, ప్రభాతవార్త:*

మండలంలోని బీచురాజుపల్లిలో రెండు రోజులుగా అభయాంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్స వ వేడుకలను బుధవారం ఆలయ నిర్మాణ దాత మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, మంజుల దంపతులు ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, పవిత్ర వేద మంత్రాలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగి పోయింది. హోమ మండపంలో నవీన్ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాదిమందికి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట తదితర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొని ఆంజనేయ స్వామి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు డిఎస్ రవిచంద్ర, మరిపెడ జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు, ప్రముఖులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

*గార్ల, జనవరి4 ప్రభాతవార్త:*

ఈనెల6 నుండి9 వరకు కేరళలో జరిగే ఐద్వ జాతీయ మహసభలను జయప్రదం చేయాలని ఐద్వ మండల అద్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి, అలవాల సత్యవతి,లు కోరారు. బుధవారం ఐద్వమండల కమిటి ఆద్వర్యంలో స్థానిక మంగపతిరావు భవన్ ఆవరణంలో వారు ఐద్వనాయకులతో కలిసి మహసభలను విజయవంతం చేయాలని కోరుతు బెలూన్‌లను ఎగురవేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు దేశం, రాష్ట్రంలో మహిళల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నా వాటిని పటిష్టంగా అమలు చేయకపోవడంతో మహిళల, చిన్నారులపై అనేక అత్యాచారాలు, దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయని వారు ఆవేధన వ్యక్తం చేశారు. ఈమహసభలలో మూడు సంవత్స రాల కాలంలో మహిళల హక్కుల పరిరక్షణకు చేయవల్సి న ఉద్యమాలకు రూపకల్పన చేయనున్నారని



తెలిపారు. అధికసంఖ్యలో పాల్గొని మహసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకురాలు తాళ్ళపల్లిరమా, చింతమౌనిక, కందులశోభ, సుజాత, తాళ్ళూరి కల్పన, పద్మ, లక్ష్మీ, ఉమా, అలివేలు, తదితరులున్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలి



*మరిపెడ, జనవరి 04, ప్రభాతవార్త:*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని బిఎస్పీ జిల్లా కార్యదర్శి అయినాల పర్శురాములు అన్నారు. బుధవారం అబ్బాయిపాలెం గ్రామంలో భారత రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాపింగ్ చేయడం ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రజల గొంతుకై లిక్కర్ స్కాం, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాల రిజర్వేషన్ల పెంపుకై పోరాటాలు చేస్తున్న ఏకైక నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో పర్శురాములు, సు వార్త,యాక య్య,శ్రీను,ప్రభాకరాచారి,నర్స య్య,ఆదిలక్ష్మి,భిక్షం, పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత ఉపాధికి ఉద్యమం



*హసన్ పర్తి ప్రభాతవార్త జనవరి 4:*

దేశంలో నిరుధ్యోగ యువతకు ఉఫాది కల్పించేంత వరకు డివైఎఫ్ఐ ఆద్వర్యంలో నిరంతర ఫోరాటం నిర్వహిస్తామని డి.వై.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మంద సుచందర్ అన్నారు. ఎర్రగట్టు గుట్ట దగ్గర జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం సంవత్స రానికి కెండు కోట్ల ఉధ్యోగాలు ఇస్తానని చెప్పి యువతను మోసం చేసిందని ఎన్నికలు వచ్చినప్పుడు యువతకు ఉఫాది కల్పిస్థామని అదికారంలోకి రావడంతోనే ఇచ్చిన హామీలను విస్మరించిందని దేశ వ్యాప్తంగా నిరుధ్యోగ యువతు ఉఫాది కల్పించే వరకు ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందకు డివైఎఫ్ఐ 42సంవత్స రాలుగా ఫోరాటం చేస్తుందని అన్నారు. దేశ వ్యాపనతంగా ప్రభుత్వ రంగాల్లో కాలీగా ఉన్న ఉధ్యోగాల్లో భర్తీకి నోటిఫికేషన్ విదుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లోకాని రమేష్, మౌనిక, కరుణ, శివ, సురేష్, రమణ రెడ్డి, హరి కృష్ణ, సంతోష్, చందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి బిఆర్ఎస్ సమావేశం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 4:*



భీమదేవరపల్లి మండల పరిధిలోని టిఆర్ఎస్ కార్యకర్తల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని మండల బిఆర్ఎస్పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి తెలిపారు. నేడు జరిగే బిఆర్ఎస్ మండల స్థాయి కార్యక్రర్తల సర్వసభ్య సమావేశం ఉదయం 10 గంటలకు బిఎస్కే ఫంక్షన్ హాల్ కొత్త కొండలో జరిగే సమావేశానికి ముఖ్య అతిధిగా హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష బాబు హన్మకొండ జడ్పీ చైర్మెన్ సుధీర్ కుమార్ జడ్పిటిసి వంగ రవి హజరవుతారని. ఈ ససమావేశానికి సర్పంచులు ఎంపిటిసిలు గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు యువజన కార్యకర్తలు మహిళా అధ్యక్షులు మహిళ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పల్లె ప్రకృతి వనం నర్సరీలను సందర్శించిన జిల్లా అధికారులు



*భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 4:*

మేజర్ గ్రామ పంచాయితీ ముల్కనూర్ లోని పల్లె ప్రకృతి వనం నర్స రీలను జిల్లా అధికారులు సందర్శించారు. బుధవారం రోజున భీమదేవరపల్లి ఎంపిడివో ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో డిఆర్డి ఓ శ్రీనివాస్ఇతర జిల్లా అధికారులు ఆహ్లాదకరంగా ఉన్న పల్లె కలప అలంకార పుష్పాలనుంచే వివిధ రకాల మొక్కల పెంపకంలో పరిశీలించి స్దానిక ఎంపిడివోను స్దానిక సర్పంచ్ మాడుగుల కొమురయ్య గారు ప్దానిక కార్యదర్శి పూర్ణచందర్‌ను సలహాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో నాగరాజు, ఎపివో కుమారస్వామి, కర్ర శ్రీధర్ రావు, టెక్నికల్ లసిస్టెంట్ ఉపాది హామి సిబ్బంది గ్రామ పంచాయితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కార్మిక రంగంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



*మహబూబాబాద్ రూరల్, జనవరి 04, ప్రభాతవార్త:*

రవాణా రంగ కార్మికుల పరిస్థితులలో మార్పులు జరగాలంటే సంక్షేమ బోర్డు ఏర్పాటు ఒక్కటే పరిష్కారమని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, సంఘర్షణ యాత్ర నాయకులు సుంకరి వీరయ్య అన్నారు. బుధవారం యాత్రలో భాగంగా జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 12 లక్షల మంది రవాణా రంగంలో కార్మికులు ఉన్నారని వారి సమస్యల పట్ల ప్రభుత్వానికి శ్రద్ధ ఉన్న సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని అలా చేయకుంటే చిన్న ప్రమాదం జరిగినా సాయం అందదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజా రవాణాను మెరుగుపర్చి కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, నాగన్న, శ్యాం, నాగయ్య, ఆజాద్, శ్రీనివాస్, దుర్గారావు, చాంద్, విక్రం, లింగయ్య, నాగరాజు, రమేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమా హైస్కూల్ ప్రహరీ గోడ కూల్చివేత



*మహబూబాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:*

జిల్లాలో అనుమతి లేకుండా ఫాతిమా హైస్కూల్ ప్రహరీ గోడను కూల్చివేసి స్థలమును, రోడ్డును ఆక్రమించుకుంటున్న బిఆర్ఎస్ అధికార పార్టీ వార్డు కౌన్సిలర్ భర్త మార్నేని రఘును చర్చి ఫాస్టర్లు, సభ్యులు నిలదీశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దారు నాగభవాని, మున్సిపల్ అధికారులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని అక్రమంగా ఫాతిమా హైస్కూల్ ప్రహరీ గోడను కూల్చివేతను పరిశీలించారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్లు, సభ్యులు మాట్లాడుతూ ఈ ఆక్రమణకు కారణం వార్డు కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి భర్త మార్నేని రఘు అని ఫిర్యాదు చేయగా దానికి తహశీల్దారు వెంటనే స్పందించి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తండ శ్రీనాథ్, బొమ్మెర సురేష్, ముజాయిద్, మాధవి, రమ, పద్మ, సమ్మక్క, యాకయ్య, రవీందర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ ఫోన్ ట్యాప్ చేయడం అప్రజాస్వామికం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 04, ప్రభాతవార్త:*

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం బహుజన సమాజ్ పార్టీ నాయకులతో పాటు రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారని పార్టీ జిల్లా ఇంచార్జి విజయ్ కాంత్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన వ్యక్తిగత గోప్యత హక్కుకు విరుద్ధంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ నేరంపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తరగం నాగన్న, అయితం ఉపేందర్, దారా ప్రసాదరావు, పాల్వాయి బుచ్చిరాములు, అయినాల పర్శురాములు, జినక లక్ష్మణ్, ఎడ్ల శ్రీనివాస్, జినక కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

## హన్మకొండ ట్రాఫిక్ ఎస్.హెచ్.ఓటి.రవికుమార్

*వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త జనవరి 4:*

నగరంలోని వాహన దారులు వాహనాలపై ప్రయాణాలు చేసే క్రమంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హన్మకొండ ట్రాఫిక్ ఎస్.హెచ్.ఓటి.రవికుమార్ అన్నారు. వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్ ఐపిఎస్, డిసిపి కె పుష్ప రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం దినసరి తనిఖీల్లో భాగంగా ఆయన మాట్లాగుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాహనానికి సంబంధించి పత్రాలు తప్పకుండా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ మధ్య కాలంలో వాహనదారుడు నంబర్ ప్లేట్ కనబడకుండా ప్లేటును వంచడం మాస్క్ తగిలించడం నెంబరు కనబడకుండా చేయడం నెందర్ ప్లేట్ లేకపోవడం నకిలి నెంబర్ వేయించుకోవడం పలు రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని అలా చేస్తే ఆర్టీవో చట్టం ప్రకారం చీటింగ్ కేసులు నమోదు చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ మధ్య రెండు రోజుల కిత్రం రెండు సంవత్సరాలుగా టిఆర్ నెంబర్ తోనే నడుపుతున్న ద్వాచక్ర వాహనదారుడు పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు గుర్తు చేశారు. కార్లు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని ఇన్సూరెన్స్ యజమాన్య పత్రాలు తప్పకుండా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరామని వారు డ్రైవింగ్ తో పాటు లైసెన్సు



లేకపోవడంతో ఎలాంటి ప్రమాదాలు జరిగిన వాహన దారుడు పై లేదా తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చారించారు.

# క్వాలిఫై అయిన వారిని ఫైనల్ ఎగ్జామ్‌కి అనుమతించాలి

*మామునూర్ ప్రభాతవార్త జనవరి 4:*

నిరుద్యోగులను మభ్యపెట్టడానికే రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ బోర్డ్ వ్యవహరిస్తుందని రంగశాయిపేట ఏరియా సిపిఎం కార్యదర్శి మాలోతు సాగర్ అన్నారు. దేశం ఎక్కడ లేని విధానాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీస్ బోర్డ్ వ్యవహరిస్తుంది. ఇంతకు ముందు 2015 నోటిఫికేషన్ 2018 నోటిఫికేషన్ లో ఉన్న ఈ వెంట్స్ ని కాదని కొత్తగా ఈ వైంట్స్ పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. 800మీటర్స్ బదులు 1600మీటర్స్ అమ్మాయిలకు100 మీటర్స్ బదులు 800పెడుతున్నారు. లాంగ్ జంప్3.8 బదులు 4మీటర్స్ పెట్టి అందరిని డిస్కవాలిఫై చేస్తు



ఏరాష్ట్రం లో లేని ఈ వెంట్స్ తెలంగాణ పోలీస్ బోర్డ్ పెట్టడం అనాయ్యం అన్నారు. ఎత్తు కొలతలలో డిజిటల్ పరికరాలు పెట్టి అభ్యర్దులను డిస్కవాలిఫై చేస్తున్నారు. ఇంతకీ ముందు నోటిఫికేషన్ లో ఎత్తు లో క్వాలిఫై ఐనా అభ్యర్దులు కూడా ఇప్పుడు దూరం ఐపోతున్నారు. అమ్మాయిలు కొంత మంది పెళ్లిళ్ళు అయిన వాళ్ళు కొన్ని ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఎప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి తులంగాణ పోలీస్ బోర్డ్ అధికారులు జోక్యం చేసుకొని రన్నింగ్ లో క్వాలిఫై అయిన అభ్యర్దులను వెంటనే మెన్స్ పరీక్షలకు అనుమతించాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగాధర్నాలు నిరసనలు చేపడుతామని అన్నారు. ఈఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగశాయిపేట ఏరియా కమిటి సభ్యులు సాంబమూర్తి గణేపాక ఓదెలు సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు ఏపాధ్యక్షులు సతీష్ కేవీపీన్ ఏరియా కార్యదర్శి ఉసిల్లకుమార్ ఇమ్మడి శ్రీనివాస్ జన్ను భారత్‌రామ సందీప్, తూర్పటి కవిత విజయ బ్లేసి ఉసిల్ల దీప తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి సీఎం పెద్దపీట

## అందరి సహకారంతో మల్లన్న జాతరను విజయవంతం చేస్తాం-వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్

*ఐనవోలు,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను పెంచేలా ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో శ్రీమల్లికారు ్జనస్వామి బ్రహ్మోత్సవాల జాతర వాల్ పోస్టర్‌ను ఆలయ ఆవరణంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.తెలంగాణరాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ యాదాద్రి,వేములవాడ,ఐలోని మల్లన్నస్వామితో పాటు ఇతర ఆలయాలకు అధిక నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు.ఈ నెల 13 నుండి ఉగాధి వరకు జరగనున్న మల్లన్న బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఆలయ ఆవరణంలో భక్తుల సౌకర్యార్థం కోసం నిర్మించిన మల్లన్న సదన్,అన్నదాన సత్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.కట్ట మైసమ ్మ ఆలయానికి ఉన్న మార్గాన్ని శుభ్రపరిచి విద్యుత్ లైట్లను అమర్చాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు,అందరి సమిష్టితో జాతరను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు,జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు,వైస్ ఎంపీపీ తంపుల మోహన్, స్తానిక సర్పంచ్ జన్ను కుమారస్వామి,ఎంపీటీసీ కొత్తూరి కల్పన మధుకర్,సర్పంచ్‌లు కత్తి దేవేందర్,మారపల్లి వెంకట్‌రెడ్డి,మాజీ ఆలయ చైర్మన్ మునిగాలసమ్మయ్య,మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్,మండల పార్టీ అధ్యక్షులు పోలేపలి ్ల శంకర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్,మండల కో-ఆప్షన్ మెంబర్ గుంషావలీ,ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్,నాయకులు మరుపట్ల నరేష్,వడిచర్ల శ్రీనివాస్,దుప్పెల్లి కొమురయ్య,వల్లకొండ సురేష్,గూబ అరుణ ్,వార్డు సభ్యులు చింత అశోక్,మహేందర్ తదితరులు ఉన్నారు.

# బొల్లికుంటలో ఉచిత వైద్య కంటి శిబిరం

*మామునూర్ ప్రభాతవార్త జనవరి 4:*

గ్రేటర్ వరంగల్ నగరంలోని 17 డివిజన్ లో ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ గద్దె బాబు ప్రారంచించారు. బొల్లికుంట గ్రామంలో డా. రాజిడిమదన్ మెహన్ రెడ్డి రత్నమాల ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పిటు చేసినందున వారికి అభినందనలు తెలుపుతూ రాన్నున రోజుల్లో అన్ని గ్రామల్లో మరిన్ని సేవలు అందించాలని కోరారు. బొల్లికుంట కు చెందిన రాజిడి వెంకట్రాం నరసింహరెడ్డి వెంకటమ్మ జ్ఞాపకార్దంతో తలపెట్టాన కార్యక్రమానికి డాక్టర్ మదన్మోహన్ రెడ్డి ఎం. వివేక్ డా.తుమ్మ ప్రభాకర్‌రెడ్డి, మంజులరెడ్డి, ఓరుగల్లు హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వా హకుడు మచ్చిక రాజు గౌడ్ కార్యక్రమానికి సహకారం అందించారని అవసరం ఉన్నవారికి ఉచితంగా కంటి అద్దాటు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ నాయకులు కత్తరపల్లి దామోదర్, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్



డైరెక్టర్ తుమ్మ రవీందర్ రెడ్డి, ఖిలా వరంగల్ సొసైటి వైస్ చైర్మన్ భూమాత, బొల్లికుంట అభివృద్ధి కమిటి అధ్యక్షుడు పసునూరి వజ్రయ్య, డివిజన్ యూత్ అధ్యక్షుడు సోల్తా నరేంద్ర గౌడ్, ఓరుగల్లు హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యుడు మహ్మాద్ రఫీ,వంశీ,రమేష్,శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటి కంటి హస్పటల్ ప్రతి నిధులు దొంతి వీరారెడ్డి, మదూరి సాంబయ్య, ఇల్లందుల శ్రీనివాస్, శ్రీధర్, మధు,గ్రామస్తులు పాల్గొన్నారు.




# బిజేపి మండల అధ్యక్షునిగా రాజ్ కుమార్

*నెల్లికుదురు, జనవరి 4, ప్రభాతవార్త*



బిజేపి మండల శాఖ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన చందు రాజ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు వద్దిరాజు రామచందర్‌రావు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, పార్టీ బలోపేతానికి చేసిన కృషికి గాను నేడు మండల పార్టీ అధ్యక్షులుగా రాజ్ కుమార్‌ను నియామకం చేశామన్నారు. అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ....తన నియమకానికి సహకరించిన గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్, యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి,రత్తిరాం తండ ఎంపిటీసి గుగులోతు మదన్‌లాల్,బీరవెళ్ళి సురేందర్‌రెడ్డి, పాపారావు, వల్లపు వెంకన్నతోపాటు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్ధుల్లో నైపుణ్యాలను పెంచాలి



*నెల్లికుదురు, జనవరి 4, ప్రభాతవార్త*

విద్యార్ధుల్లో పాఠ్యాంశాలకు సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ధి చేసే విదంగా పిల్లలను ఉత్తేజ పరిచి పిల్లలు ప్రతిస్పందించేలా కృషిచేయాలని స్ధానిక ఎంఈఓ గుగులోతు రామునాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ పాఠశాలను సందర్శించి, ఉపాద్యాయులు విద్యార్ధులకు భోదిస్తున్న విధానంతో విద్యార్ధులకు ఎంతవరకు ప్రతిస్పందిస్తున్నారనే విషయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం వెంకటరాజయ్య, ఇంద్రసేనారెడ్డి, ఉపాద్యాయులు బొమ్మరాతి సాయిలు, లక్ష్మన్, శ్రావణి పాల్గొన్నారు.

# పి.ఆర్.టి.యు క్యాలెండర్ ఆవిష్కరణ

*ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 4:*

మండలంలోని దామెర గ్రామంలో బుధవారం రోజున టిఎల్ఎం టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తొలిమెట్టులో భాగంగా పాఠశాలకు వచ్చిన .జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ప్రారంభించి అనంతరం పి.ఆర్.టి.యు క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఆనంతరం పిఆర్‌టియు తెలంగాణ హన్మకొండ జిల్లా అధ్యక్షులు రావు కార్ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనుసంధానంతో నడుస్తున్న పి.ఆర్.టి.యు యూనియన్ ఏర్పాటు చేసిందని టీచర్ల సమస్యలను జడ్పీచైర్మన్ తో ముఖ్యమంత్రి గారికి తెలియపరుచుటకు సముఖంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు ఎంపిపి మేకల స్వప్న వైసిప్ తంగడ నరేష్ మండల పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ పాఠశాల హెచ్ఎం సాంబ శివరెడ్డి బావుపేట్, ఎల్కతుర్తి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎల్. మనోహర్‌నాయక్, ఎంపిటిసిలు రజిని వెంకన్న గొర్రె ఆదాము వివిధ గ్రామాల ఉపాధ్యాములు హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

*ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 4:*

దామెర చింతలపల్లి గ్రామానికి చెందిన సతూరి ఆరోగ్యం చింతలపల్లి లో పిన్ కేర్ ఫైనాన్స్ తెలంగాణ స్టేట్ జనరల్ మేనేజర్ చిరంజీవి అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. టిఆర్ఎస్ నాయకుడు రామంచ స్వామి తండ్రి యాదయ్య అనారోగ్యంతో మృతి చెందాడు వారి కుటుంబాలను, హన్మకొండ జడ్పీచైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్, ఎంపిపి మేకల స్వప్న, హాజరై తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట ుం గొడిశాల సమ్మయ్య గౌడ్, సర్పంచ్ కుడితాడి అనిత రాజు, ఎంపిటిసి బోంకూరి రజిత రవీందర్, సాతూరి చంద్రమౌళి, సుకినే సుధాకర్ రావు, డెంగు రమేష్, బ్యాంకు డైరెక్టర్ సమ్మయ్య, డుకిరే బాబురావు, రాజేశ్వర రావు, కొమురయ్య, అడ్డూరి నవీన్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# పని చేసే ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి

గూడూరు, జనవరి 4, (ప్రభాతవార్త)

ప్రజా సంక్షేమం కోసం పని చేసే ప్రభుత్వాలను కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రజలపై ఉందని, సాయపడిన వారిని ఎప్పటికి మరచిపోవద్దని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని లైన్‌తండా గ్రామానికి నూతనంగా మంజూరైన ప్రభుత్వ రేషన్ దుకాణాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మన ఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమంలో లైన్‌తండా వాసులకు ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్ దుకాణం మంజూరు చేయించడం జరిగిందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకునే ఇబ్బంది ఇప్పటి నుండి ఉండదన్నారు. ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు



అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని విస్మరించవద్దని అన్నారు. ప్రజల కోసం పని చేస్తున్న కెసిఆర్ అవసరం దేశానికి కూడా ఉందని గుర్తించిన కారణంగానే బిఆర్ఎస్ ఏర్పాటు చేసారని, పలు రాష్ట్రాల్లో బిఆర్ఎస్‌లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు. స్థానికంగా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అక్కడ ఇచ్చేది కెసిఆర్ అయితే ఇక్కడికి తెచ్చేది శంకర్‌నాయక్ మా త్రమే అన్నారు. రోడ్ల నిర్మాణాలకు,పాత రోడ్ల రెనొ వ్యవల్స్‌కు కూడా ప్రభుత్వం మంజూరు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, డిసిఓ నర్సింగరావు, తహసిల్దార్ అశోక్‌కుమార్, డిటి నారాయణరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, సంపత్‌రావు, కటార్‌సింగ్, సమ్మక్క, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే హక్కు పత్రాలు ఇవ్వాలి

కేసముద్రం, జనవరి 4, (ప్రభాతవార్త)




మండలంలోని తౌర్యాతండా శివారు చంద్రతండాలో వాస్తవంగా సాగులో ఉన్న పోడు రైతులకు మాత్రమే హక్కు పత్రాలు ఇవ్వాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి డిమాండ్ చేసారు. చందుతండాకు చెందిన నిరుపేద గిరిజనులు 12 మంది తమ పార్టీ ఆధ్వర్యంలో 2001 నుండి 16 ఎకరాల భూమిలో పోడు సాగు చేసుకుంటు కుటుంబ జీవనం గడుపుతున్నారని, అటవీ అధికారుల దాడులు, దౌర్జన్యాలను ఎదుర్కొని అక్రమ కేసులకు కూడా గురయ్యారని అన్నారు. కాగా ఐటీవల ప్రభుత్వం పోడు భూములకు హక్కుపత్రాలు ఇచ్చే క్రమంలో ధరఖాస్తులు ఆహ్వానించగా ఈ 12 మంది రైతులు ధరఖాస్తులు చేసుకున్నారని, అయితే వాటిని పూర్తి పరిశీలన చేయకుండా భూమిలో సాగులో లేని అనర్హులకు హక్కు పత్రాలు ఇచ్చే ప్రయత్నం జరుగుతున్నదని ఆరోపించారు. అక్కడి బీట్ అధికారి ముడుపులకు ఆశపడి అర్హులకు అన్యాయం చేసేందుకు చూస్తున్నాడని, అలా జరిగితే తమ పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు. విచారణ జరిపి బీట్ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. రాబోయే రోజుల్లో జిల్లా సమగ్రాభివృద్ధికి సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మంద భాస్కర్, గుండు సోమయ్య, మంజ్యనాయక్ పాల్గొన్నారు.

## కేసముద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ

కేసముద్రం, జనవరి 4, (ప్రభాతవార్త)

తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధుడు, మాజీ ఎంపి భీంరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఎంసిపిఐయు మండలశాఖ ఆధ్వర్యంలో కేసముద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఈనెల 9న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సభకు పెద్దెత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నర్సింహారెడ్డి పోరాట స్పూర్తితో యువత నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలనపై ప్రజలను సమీకరించి పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్‌కె సలీం, జాటోతు బిచ్చానాయక్, వెన్ను ఎల్లయ్య, వేల్పుల వెంకన్న, రత్నం, సురేష్, కత్తుల సందీప్, మురళి, కుమార్, లెనిన్, కరుణాకర్ పాల్గొన్నారు.




## 7న ఆంగ్ల ప్రతిభా పోటీలు

గూడూరు, జనవరి 4, (ప్రభాతవార్త)

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7న గూడూరు మండలంలో ఇంగ్లీష్ టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు ఆ అసోసియేషన్ మండల కన్వీనర్ పులుసం సాంబయ్య తెలిపారు. గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్టోరి టెల్లింగ్, స్పెల్ విజార్డ్ టెస్టు‌ను 8, 9వ తరగతుల విద్యార్థులకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యే విధంగా ఆయా పాఠశాలల హెచ్ఎంలు దృష్టి సారించాలని, విద్యార్థుల వెంట ఒక గైడ్ టీచర్‌ను కూడా పంపించాలని కోరారు.

## క్రీడా సామగ్రి అందజేత

కేసముద్రం, జనవరి 4, (ప్రభాతవార్త)



ఇనుగుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలకు శ్రేయోభిలాషి ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం క్రీడా సామాగ్రిని అందజేసారు. ఈమేరకు రాజ్యసభ సభ్యుడు ఒద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా వీటిని పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ విష్ణుజగతి మాట్లాడుతూ తమ ట్రస్టు ఇనుగుర్తి మండలాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తొలుత హైస్కూల్ విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒద్దిరాజు పెద్దవెంకన్న, దోసపాటి గోపాల్, వద్దిరాజు రమేష్ పాల్గొన్నారు.

## టీఎస్‌యుటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

పాలకుర్తి, జనవరి4 (ప్రభాతవార్త) :

టీఎస్‌యుటీఎఫ్ 2023నూతన సంవత్సర క్యాలెండర్ స్టిక్కర్లను బుధవారం మండలకేంద్రంలోని మండల వనరుల కేంద్రం ఆవరణలో గ్రామసర్పంచ్ వి.యాకాంతరావు నోడల్ అధికారి యాకయ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు టి.హేమలత, మండలశాఖ అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా హేమలత మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని అనానరు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, రమేష్, ప్రసాద్, ఆర్.ప్రసాద్, సరస్వతి, విజయ, రాణి, అశోక్, నర్సయ్య, వెంకట్, నాగరాజు పాల్గొన్నారు.




## ఎన్ఎల్‌సి చైర్మన్‌గా కాల్సాని

### మానుకోట జిల్లాకు దక్కిన గౌరవం

### బంధుమిత్రుల హర్షం

గూడూరు, జనవరి 4, (ప్రభాతవార్త)



కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నైవేలి లిగ్నైట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎల్‌సి) తాత్కాలిక చైర్మన్‌గా జిల్లాకు చెందిన కాల్సాని మోహన్‌రెడ్డి భాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం ఆ సంస్థ డైరెక్టర్ పనిచేస్తూ ప్రతిభావంతుడుగా పేరు తెచ్చుకున్న కాల్సాని జిల్లాలోని జామాండ్లపెల్లి వాస్తవ్యుడు కాగా గూడూరు మండలంతో కూడా ఆయనకు అనుబంధం ఉంది. గతంలో సింగరేణి కంపెనీలో జిఎంగా పని చేసిన మోహన్‌రెడ్డి ఎన్ఎల్‌సిలో సిజిఎంగా దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఆయన తన సేవలను అందించారు. ఉత్తరప్రదేశ్‌లోని పవర్‌ప్రాజెక్టు సిఇఓగా కూడా ఆయన పని చేసారు. ఆ తర్వాత ఎన్ఎల్‌సిలో విశిష్ట సేవలను అందించిన క్రమంలో రాష్ట్రపతి అవార్డుతో పాటు పలు అవార్డులు స్వంతం చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టిపెరిగిన మోహన్‌రెడ్డి ప్రభుత్వ విద్యాసంస్థలలోనే తన విద్యాభ్యాసం చేసారు. కాగా ఉన్నత చదువులు చదివి ఆయన జాతీయస్థాయి హోదాకు ఎదగడం, ఎన్ఎల్‌సి చైర్మన్ కం సిఎండిగా భాధ్యతలు చేపట్టడం జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు వేం వాసుదేవరెడ్డి హర్షం వ్యక్తం చేసారు.

## కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టండి

గూడూరు, జనవరి 4, (ప్రభాతవార్త)




మక్కజొన్న పంటలను ఆశిస్తున్న కత్తెర పురుగు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, లేకుంటే నష్టపోవాల్సి వస్తుందని మల్యాల కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు బి.క్రాంతికుమార్, ఎన్.కిషోర్‌కుమార్‌లు అన్నారు. మండలంలోని కొల్లాపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన మక్క రైతుల అవగాహన సదస్సులో వారు పలు సూచనలు చేసారు. రెక్కల పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విత్తనాలు వేసే ముందు లోతైన దుక్కులు చేయాలన్నారు. కత్తెర పురుగు నివారణకు సయాంట్రనిలిప్రోల్, థయామిథాక్సమ్ అనే మందును కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని, మక్కజొన్నను పప్పు ధాన్య పంటలతో అంతర్‌పంటగా సాగు చేయాలని సూచించారు. ఆ తర్వాత దశలవారీగా మందులు పిచికారి చేయాలని, లార్వాల నివారణ కొరకు కూడా పురుగుమందులు పిచికారి చేయాలని సూచించారు. ఈ సదస్సులో మండల వ్యవసాయాధికారి అల్లె రాకేష్, సర్పంచ్ పిన్నింటి సుధాకర్‌రావు, ఎఇఒ పున్నంచందర్ పాల్గొన్నారు.

## ఎంసిపిఐయు కొవ్వొత్తుల ప్రదర్శన

గూడూరు, జనవరి 4, (ప్రభాతవార్త)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు భీంరెడ్డి నర్సింహారెడ్డి శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా ఎంసిపిఐయు గూడూరు మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గూడూరులో కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నూకల ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గ్రామగ్రామాన ఈ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భీమ్‌రెడ్డి పోరాటాలు నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై యువత పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బందెల వీరస్వామి, కటకం బుచ్చిరాములు, తాడం నర్సయ్య, బి.అనిల్, ఎన్.ప్రశాంత్ పాల్గొన్నారు.

# మేడారం మినీ జాతర ఏర్పాట్లపై పీవో సమీక్షా సమావేశం



**ఏటూర్‌నాగారం, జనవరి 04, ప్రభాతవార్త:** స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఫిబ్రవరిలో జరగనున్న మేడారం మినీ జాతర ఏర్పాట్లపై బుధవారం పీవో అంకిత్ (ఐఏఎస్) వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ వైద్య శిబిరాల ఏర్పాటు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, నీటి పారుదల, రోడ్ల సౌకర్యాలు, లైటింగ్, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, సులభ్ కాంప్లెక్స్‌ల నిర్వహణ, అంతర్గత రోడ్ల మరమ్మతులు, దేవాలయాలకు పేయింటింగ్‌లు, విద్యుత్ దీపాలంకరణ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. మినీ మేడారం జాతర దృష్టిలో ఉంచుకొని కనీస సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖల సంయుక్త తనిఖీలలో అత్యవసర పనులకు అవసరమైన ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. సమగ్ర ప్రతిపాదనలు ములుగు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వాని సమర్పించాలని సూచించారు. మినీ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ పీవో వసంతరావు, పీవో దామోదర్ స్వామి, ఎస్‌ఓ రాజ్ కుమార్, ఈఓ రాజేంద్ర, డీపీవో వెంకయ్య, డీ ఎం అండ్ హెచ్‌ఓ అప్పయ్య, ఈఈ ఎంబి సుభాష్, ఇరిగేషన్ ఇఇ వెంకట కృష్ణ, ఎంపీడీసీఎల్ డిఇ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకపేటలో దారి కోసం ఘర్షణ

## పత్తిమిల్లు యజమాని భార్యపై గ్రామస్తులు దాడి
## రజకుల భూమిపై కౌన్సిలర్ దౌర్జన్యం



**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

పట్టణంలోని ద్వారకపేట గ్రామంలో స్మశానవాటికకు పోవడానికి దారి కోసం గ్రామస్తులు, పత్తిమిల్లు యజమాని మధ్య గత కొద్ది కాలం నుంచి ఘర్షణ వాతావరణం నెలకొంది. కొన్ని సంవత్సరాల నుంచి పత్తి మిల్లు యజమాని బొట్ల రాజిరెడ్డి, తన మిల్లు ముందున్న సొంత దారిలోనుంచి స్వశానవాటికకు పోవడానికి గ్రామస్తులను అవకాశం కల్పిస్తున్నారు. ఈ క్రమంలో పత్తిమిల్లులో క్వింటాల కొద్ది పత్తి ఉన్న సమయంలో గ్రామస్తులు శవాలను తీసుకుపోయే క్రమంలో టపాసులు పేల్చడం వల్ల ఏదైనా ప్రమాధం జరుగుతుందనే ఉద్దేశంతో రాజిరెడ్డి తన సొంత భూముల నుంచి శవాలను తీసుకుపోకూడదని అడ్డుకున్నారు.

దీంతో గ్రామస్తులందరు గొడవ పడగా రెవిన్యూ అధికారులు వచ్చి పరిశీలించగా రాజిరెడ్డిదే అని ఉదార స్వాభావంతో దారి నుంచి గ్రామస్తులను పోనివ్వాలని కోరగా అందుకు రాజిరెడ్డి ఇంత కాలం తాను గ్రామస్తులను దారి నుంచి పోనివ్వడానికి అంగీకరించాను కాని ఇప్పుడు పోనివ్వను అని చెప్పడంతో గ్రామస్తులకు, రాజిరెడ్డికి మధ్య నిత్యం ఘర్షణ వాతావరణం నెలకొంది.

కాగా బుదవారం గ్రామస్తులు పత్తిమిల్లుకు పోయే దారిని జేసీబీతో ద్వంసం చేస్తుండగా యజమాని భార్య మొట్ల అనిత అడ్డుకోవడంతో గ్రామస్తులు ఆమెపై దాడి చేశారు. దాడి చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రాజిరెడ్డి తెలిపారు.

### రజకుల భూమిపై కౌన్సిలర్ దౌర్జన్యం...

ఒక పక్క దారి కోసం ఘర్షణ జరుగుతుంటే ఆరో వార్డు కౌన్సిలర్ రామసాయం శ్రీదేవి రజకులకు చెందిన మడేలయ గుడి స్థలంపై దౌర్జన్యానికి పాల్పడుతుందని రజక సంఘం నాయకులు సదానందం, వెంకటేష్, రవి, మధు, సతీష్, సందీప్, శివ, వీరన్న, సాంబయ్య, సారయ్య, ఇందిరా, విక్రమ్‌లు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 234/1లో రజకులకు మడేలయ గుడితో పాటు దోబీ గాట్‌కు భూమి కేటాయించగా స్థానిక కౌన్సిలర్ రామసహాయం శ్రీదేవి గ్రామస్తులను ఉసిగొలిపి మడేలయ గుడి ఆవరణంలో చొరబడి చుట్టు నిర్మించుకున్న పెన్సింగ్‌ను ద్వంసం చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా కౌన్సిలర్ శ్రీదేవి తన పద్దతిని మార్చుకోవాలని ఒక ప్రజాప్రతినిధి అయి ఉండి రజక కులస్తులకు అండగా ఉండాల్సిందిపోయి దౌర్జన్యానికి పాల్పడటం సిగ్గుచేటన్నారు.

# విద్యావైద్య రంగాల్లో నర్సంపేట ఆదర్శం

## ఉప్పరపల్లిలో మన ఊరు మన బడి పనులకు శంకుస్థాపన
## పల్లె దావఖాన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పెద్ది

**చెన్నారావుపేట, జనవరి 4, ప్రభాతవార్త**

ఇప్పటి వరకు వ్యవసాయ వాణిజ్యపంటల్లో మొటి స్థానంలో నిలిచిన నర్సంపేట నియోజకవర్గం రానున్న రోజుల్లో విద్యావైద్య రంగాల్లో సైతం అగ్రస్థానంలో నిలుస్తామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బుదవారం పర్యటించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా రూపాయలు కోటి 7లక్షలతో నిర్మించే పంటకు శంకుస్థాపన చేశారు. అలాగే ఇటీవలే నూతనంగా నిర్మించిన పల్లెదావఖాన ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పల్లెల్లో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలకు పక్కా భవనాలు మంజూరి చేయడమే గాక వైద్యులు సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. దీంతో వైద్య సేవలు ఉధృతంగా అందుతాయన్నారు. వీటితో పాటు విద్యారంగానికి మంచి రోజులు వచ్చాయన్నారు. నియోజకవర్గంలో 104 పాఠశాలలు ఎంపిక చేయగా వాటి అభివృద్ధి కోసం రూపాయలు 30 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అదను తరగతి గదులు మౌళిక వసతులు అందించడమే లక్ష్యమాన్నరు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షుడు బాదావత్ విజేందర్, జడ్పిటిసి పత్తినాయక్, ఏంపిడివో ప్రకాష్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, స్థానిక ఎంపిటిసి విజేందర్‌రెడ్డి, వైద్యాధికారులు సరోజ, సుమన్, రైతు సమన్వయ సమితి మండల బాధ్యుడు బుర్రి తిరుపతి, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, వైస్ చైర్మన్ చింతకింది వంశీ, పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్, ప్రజాప్రతినిధులు కుండె మల్లయ్య, గుండాల మహేందర్, ఎంఎ గఫర్, జున్నుతుల రాంరెడ్డి, చింతకింది వంశీ పాల్గొన్నారు.





# కౌకొండలో దళితుల అసైన్డ్ భూమి దొరలు కబ్జా

## దళితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం
## టిడిపి పార్టీ పరకాల ఇంచార్జ్ గన్నోజు శ్రీనివాస్



**నడికూడ, ప్రభాతవార్త:** నడికూడ మండలం కౌకొండ గ్రామంలో ప్రభుత్వం దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూమిని దొరలు ఆక్రమించుకున్నారని దళితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలుగుదేశం పార్టీ పరకాల నియోజక వర్గ ఇంచార్జ్ గన్నోజు శ్రీనివాసచారీ అన్నారు. బుదవారం గ్రామంలోని చెరువును పరిశీలించి కబ్జాకు గురవుతున్నాఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఈ సందర్బంగా ఆయన విలేకరుల సమక్షంలో ఆయన మాట్లాడుతూ కౌకొండ గ్రామంలో దళితుల అసైన్డ్ భూమిని దొరలు కబ్జా చేశారని అంతే కాకుండా గ్రామానికి అవసరమయ్యే చెరువు అక్రమణకు గురవుతున్నా ఇంత ఎవరూ స్పందించకపోవడం ఈ తతంగం అంతా స్తానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కనుసన్నుల్లోనే జరుగుతుందని ఆరోపించారు. గ్రామ చెరువు పక్కన సాగుకోసం గత ప్రభుత్వం ముగ్గురి దళిత కుటుంబాలకు ఇచ్చిన 75 గుంటల భూమిలో ఎమ్మెల్యేకు సంబందించిన వారు దొరలు కలిసి మొరం నింపి పొలం సాగు చేస్తున్నా ఇదంతా స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి తెలియకుండా జరుగుతుందా అని ప్రశ్నించారు. అంతే కాకుండా ఈ భూమిలో నుండి 7 గుంటలు గ్రామాభివృద్ధికి దొరలు దానం చేసినట్లు చెబుతున్నారని అన్నారు. బంగారు తెలంగాణ చేస్తానని సీఎం కేసీఆర్ చెబుతున్నారు కాని దళితుల భూమి కబ్జాకు గురవుతునా ్న స్థానిక ఎమ్మెల్యే మాత్రం చూసీచూడనట్లు వ్యవరిస్తున్నారని అన్నారు. వీరికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వారంలో న్యాయం జరగకపోతే తెలుగుదేశం పార్టీ తరుపున పోరాటం చేస్తామన్నారు. నడికూడ ఎమ్మార్వోకు విషయం తెలియజేసి వీరికి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అద్యక్షుడు లక్కం ప్రకాష్, ప్రధానకార్యదర్శి గంగబోయిన రవిందర్, పార్లమెంట్ కార్యదర్శి చిదురాల రామన్న, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి సుంకరి దిలీప్, తెలుగు యువత నడికూడ మండల అద్యక్షుడు బందెల శివ, నడికూడ మండల సీనియర్ నాయకుడు తాళ్లపల్లి యుగందర్, రాష్ట్ర రైతు ప్రచార కార్యదర్శి రేగూరి ప్రకాశ్‌రెడ్డి, నాయకులు గూడెం చంద్రమౌళి పాల్గొన్నారు.

### అ క్రమంగా మా భూమిని కబ్జా చేశారు

అక్రమంగా మా భూమిని దొర కుమారులు కబ్జా చేశారని మా భూమి మాకు కావాలని గ్రామానికి చెందిన మేకల కుమాస్వామి, చర్ల కుమారస్వామి, మేకల లక్ష్మి, మేకల నిర్మల మాట్లాడుతూ న్యాయం చేయాలని కోరారు. ప్రభుత ్వం ఇచ్చిన పట్టాలపై బ్యాంకులలో లోన్ కూడా పొందినట్లు వారు తెలిపారు.



# ఆర్వో ఎఫ్ఆర్ ధరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:**



అటవీ హక్కుల పట్టాల కొరకు స్వీకరించిన ధరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆర్వోఎఫ్ఆర్ కార్యక్రమం ద్వారా బయ్యారం, గార్ల మండలాల్లో స్వీకరించిన క్లెయిమ్స్ పరిశీలనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూములా, ప్రభుత్వ భూములా అన్నది ముందుగా నిర్ధారించుకొని క్లెయిమ్స్ పరిశీలన చేయాలన్నారు. అదేవిధంగా భూముల సంక్రమణ విధానం సమగ్రంగా పరశీలన చేసి పాత పహణీలను పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో కొమురయ్య, అధికారులు ఎర్రయక్క, కృష్ణమాచారి, నర్సింహమూర్తి, పున్నం చందర్, తహాశీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.